**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 07-08-2025 | సంపుటి: 11 | సంచిక: 184 | పేజీలు: 8 | వెల: రూ 3-00


కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
'స్త్రీశక్తి' పథకానికి 15న రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం
అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు
వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమి
40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
సింగపూర్‌లో జగన్ అక్కడి మంత్రులను బెదిరించారన్న చంద్రబాబు
కేబినేట్ సమావేశ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారది



అమరావతి,ఆగస్ట్6: రాష్ట్రంలో నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార, ప్రసారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'స్త్రీ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వెల్లడించారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ప్రస్తావించడంతోపాటు- తమ సింగపూర్ పర్యటనకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా మంత్రులతో సీఎం చంద్రబాబు పంచుకున్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని.. అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. రూ.900 కోట్ల ఏపీ బీడీసీఎల్ రుణాలకు ప్రభుత్వ హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమిని ఇచ్చేందుకు క్యాబినెట్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం పెంచామన్నారు. 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు- తెలిపారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కేబినెట్ మంత్రులను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అయితే ఆగస్ట్ 15వ తేదీ.. స్వాతంత్ర దినోత్సవమని.. ఆ రోజు చాలా కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు విన్నవించారు. కానీ టైమ్ అడ్జెట్ చేసుకుని ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని వారికి సీఎం సూచించారు. ఇక ఈ కేబినెట్ సమావేశంలో కొత్త బార్ పాలసీను ఆమోదించారు. అయితే కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాపుల్లో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం ప్రారంభానికి ముందే.. ఆటో డ్రైవర్లను పిలిపించి వారితో మాట్లాడాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో సూచించారు. ఈ సూచనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆటో డ్రైవర్లను వెంటనే పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు- చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. వారితో మాట్లాడి తగిన సహాయం చేయాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దెబ్బకు సింగపూర్ వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రానని చెప్పారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారు.. అక్కడికి వెళ్లి సింగపూర్ మంత్రులను బెదిరించారని చెప్పారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి జరిగిందని తెలిపారు. అలాగే సీడ్ క్యాపిటల్‌లో తాము భాగస్వామ్యం కాబోమని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌కు వాళ్లని రమ్మని ఆహ్వానించామని తెలిపారు. స్నేహ సంబంధాలు కొనసాగించాలని వారిని సూచించినట్లు- పేర్కొన్నారు. అందుకు వాళ్లు సైతం ఒప్పుకున్నారని చెప్పారు.. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 41 సమావేశాల్లో పాల్గొన్నానన్నారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్‌లో భాగంగా ఏపీకి పెట్టు-బడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు జులై 26 నుంచి 31వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో



ఆయన వరుసగా భేటీ-లు నిర్వహించారు. ఆ క్రమంలో పెట్టు-బడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు.

# న్యూ పవర్ కాంప్లెక్ ఘురా

కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన మోదీ..
కీలక మంత్రిత్వ శాఖల కార్యాలయాలన్నీ ఒకేచోట



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ కీలక మంత్రిత్వ శాఖల కార్యాలయాలన్నింటినీ ఒక చోట చేర్చే 'కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ బిల్డింగ్స్'లో మొదటిదైన 'కర్తవ్య భవన్ 3' ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. ఢిల్లీలోని అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల కార్యాలయాలు ఇక నుంచి ఇక్కడ నుంచే పనిచేయనున్నారు. ఈ తరహాలో 10 కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ బిల్డింగ్‌లు నిర్మించేందుకు కేంద్రం సంకల్పించింది.ఢిల్లీలో వేర్వేరు చోట్ల ఉన్న ప్రభుత్వ మంత్రిత్వ శాఖల కార్యాలయాలను ఒకే చోటకు తీసుకురావడం ద్వారా పనిసామర్థ్యం, సమన్వయం పెరుగుతుందని కేంద్రం ఆలోచనగా ఉంది. ఇందులో భాగంగా మొదటి కర్తవ్య భవన్-3ని ప్రధాని ప్రారంభించారు. హోం శాఖ, విదేశాంగ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఈ, డీఓపీటీ, పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్, ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వయిజర్ కార్యాలయాలు ఇక్కడి నుంచి పనిచేయనున్నాయి. నార్త్, సౌత్ బ్లాక్‌లలో ఉన్న ఈ కార్యాలయాలు కర్తవ్య భవన్‌కు తరలి రాను న్నాయి. రైసిన్ హిల్‌లో రెండు బ్లాక్‌లను భారతదేశ ఇతిహాస, ఆధునిక చరిత్రను ప్రతిబింబించే మ్యూజియంగా మార్చన ున్నారు.ప్రస్తుతం పలు కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యాలయాలు పాతపడిన శాస్త్రి భవన్, క్రిషి భవన్, ఉద్యోగ్ భవన్, నిర్మాణ్ భవన్‌లలో నడుస్తున్నాయి. ఇవన్నీ 1950-1970 మధ్య నిర్మిత మయ్యాయి. ఇవన్నీ నిర్మాణపరంగా కాలం చెల్లినవిగా ప్రభుత్వం భావిస్తోంది. ప్రత్యామ్నా యంగా సెంట్రల్ విస్టా రీడవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా కామన్ సెంట్రల్ సెక్రటే రియట్ (సీసీఎస్) కింద పది భవంతులు నిర్మించాలని కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటిలో 2-3 భవనాలు నిర్మాణ దశలో ఉ న్నాయి. నెలలో పూర్తయ్యే అవకాశాలున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి 10 సీసీఎస్ భవ నాల నిర్మాణం పూర్తికావాల్సి ఉంది.

# జివిఎంసిలో వైకాపాకు షాక్

స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి గెలుపు
10 స్థానాల్లో కూటమికి 9..వైకాపాకు ఒకటి



విశాఖపట్నం,ఆగస్ట్6 విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్, డిప్యూటీ-మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకోగా, బుధవారం తాజాగా జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి. మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది. అంటే 8 స్థానాల్లో టీడీపీ, ఒక్క స్థానంలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీ అతి కష్టం మీద ఈ సీటును గెలుచుకుందని తెలుస్తోంది. ఇక ఈ జీవీఎంసీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే గతేడాది స్టాండింగ్ కమిటీ- ఎన్నికలలో కూటమి క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ సారి మాత్రం కూటమి తొమ్మిది స్థానాలను -కై-వసం చేసుకుంది. ఈ రోజు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 వరకు ఈ ఓటింగ్ పక్రియ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 92 మంది తమ ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. అయితే ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు- తెలుస్తుంది. అందుకే వైసీపీ ఘన విజయం సాధించిందనే వాదన వినిపిస్తోంది. ఎందుకంటే.. గతేడాది జరిగిన ఇవే ఎన్నికల్లో 10కి 10 స్థానాలు కూటమిలోని పార్టీలు గెలుచుకున్నాయి. కానీ ఈ సారి ఒక స్థానాన్ని కూటమి కోల్పోయింది. ఇక ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో కార్పొరేషన్ కార్యాలయం వద్ద పండగ వాతావరణం నెలకొంది. అలాగే ఒక్క స్థానాన్ని ఎందుకు కోల్పోయామనే అంశంపై సైతం సమీక్షించు కుంటామని కూటమిలోని పార్టీల నేతలు పేర్కొన్నారు. దీంతో జీవీఎంసీలో కూటమి పార్టీల ఆధిపత్యం కొనసాగుతున్నట్లు అయింది.

# ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి: ఈసీకి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు6: బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు



బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీఓ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

మహాధర్నాలో డిప్యూటి సిఎం భట్టి డిమాండ్

న్యూఢిల్లీ,ఆగస్ట్6: బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బిల్లు ఆమోదం కోసం నినాదాలు చేస్తూ.. జంతర్ మంతర్ వద్ద బైఠాయించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్‌గా సర్వే చేసినట్లు- చెప్పుకొచ్చారు. బిల్లు



అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు- భట్టి చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భట్టి మండిపడ్డారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటు-న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని భట్టి విమర్శించారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా.. కనిమొళి మద్దతు

ఢిల్లీ,ఆగస్టు 6): బీసీ రిజర్వేషన్లు 42శాతం కేంద్రప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ నేతలు జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు డీఎంకే ఎంపీ కనిమొళి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ వేదికగా కనిమొళి మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళినాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని ఉద్ఘాటించారు డీఎంకే ఎంపీ కనిమొళి.పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందని గుర్తుచేశారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం తమిళనాడు అని నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్లు పెంపునకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు డీఎంకే పూర్తి మద్దతు ఇస్తోందని ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పార్లమెంటులో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందని ఎంపీ కనిమొళి పేర్కొన్నారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ కిం కర్తవ్యం20



నల్గొండ, ఆగస్టు 6, సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడినా, దానిని వ్యతిరేకిస్తూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేయడంతో వార్తలకెక్కుతున్నాడు. గతంలో రేవంత్ రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేసిన రాజగోపాల్ రెడ్డి ప్రస్తుతం ట్వీట్ లు మాత్రమే చేస్తున్నారు. తాజాగా సోషల్ మీడియాపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉటంకిస్తూ కోమటిరెడ్డి బ్రదర్ చేసిన ట్వీట్ మళ్లీ చర్చకు దారితీసింది. దానికి కారణాలు ఏమైనా, రేవంత్ రెడ్డిని విమర్శించేందుకు మాత్రం మంత్రి పదవి ఇవ్వలేదనే కోపమే అని అంటున్నారు.గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీ లో చేరి ఎన్నికల్లో ఓటమి చవిచూసిన ఆయన తిరిగి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో కాంగ్రెస్ లో చేరిన ఆయనకు సమయం అనుకూలించలేదు. పీసీసీ పగ్గాలు రేవంత్ రెడ్డి కి అప్పగించిన తరువాత ఏకంగా అప్పటి ఇంచార్జి కి డబ్బులు ఇచ్చి ఆ పదవి కొనుక్కున్నాడని రేవంత్ పై చేసిన విమర్శ కాంగ్రెస్ పార్టీ లో కలకలం సృష్టించింది. అది మొదలు రేవంత్ రెడ్డిపై విరుచుకు పడడమే పనిగా పెట్టుకొని, ఎన్నికల వరకు రేవంత్ రెడ్డిపై విమర్శల పరంపర కొనసాగించాడు. తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్లుగా రేవంత్ రెడ్డి ఆయన చేసిన విమర్శలను పెద్దగా లెక్కచేయలేదు. తన లక్ష్యం వైపు మాత్రమే దూసుకెళ్లాడు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తరువాత సీఎం రేసులో సైతం తాను ఉన్నట్లు రాజ గోపాల్ రెడ్డి ప్రచారం చేసుకున్నారు. అధిష్టానం కూడా తమవైపు చూస్తున్నారని కలలు కన్నాడు. కానీ అందుకు గ్రౌండ్ వర్క్ కూడా చేయని కోమటి బ్రదర్స్ ఆ పదవిని ఆశించడం. తమకు తామే మీడియా లో ప్రోజెక్ట్ చేసుకోవడం వరకే పరిమిత మయ్యారు. కానీ రేవంత్ రెడ్డిని అధిష్టానం ముఖ్యమంత్రిని చేసిన తరువాత ఒక్కసారిగా ఆ మాయ నుంచి బయటికి వచ్చిన కోమటి బ్రదర్స్ తమ స్థానం ఏంటో తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి ఆశించి భంగపడ్డ రాజగోపాల్ రెడ్డి కనీసం మంత్రి పదవి కూడా సాధించలేకపోవడం, అందుకు ఏవేవో కారణాలు తనకు తానే ఊహించుకొని, అనుచర గణానికి, స్నేహితులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఆయనకు నిత్యం బాకా ఊదే కొన్ని మీడియా సంస్థల ప్రతినిధులు పదేపదే మంత్రి పదవి విషయంలో ఆయన్ను ప్రశ్నించడం, ఆయన ఏదో ఈక్వేషన్లు చెప్పి తప్పించుకోవడం పరిపాటైంది. అధిష్టానంపై విశ్వాసం అంటూనే, రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం వ్యతిరేక ప్రభావం చూపుతుందని ఆలోచించకోవడంతో ఇంకా ఆయన అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోతున్నాడని అర్థమవుతుంది.ఏదో విధంగా ప్రతిదినం వార్తల్లో ఉండాలనే అలవాటుతో ప్రతీ విషయంపై స్పందించడం కూడా ఆయనకు అవకాశాలను దూరం చేస్తున్నాయని తెలుసుకోలేకపోతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.కోమటిరెడ్డి బ్రదర్స్ ఏవిధంగా వ్యవహరిస్తున్నారు. పార్టీపై ఎంతవరకు విశ్వాసంలో ఉన్నారు. అధినాయకత్వం విషయంలో ఏ విధంగా వ్యవహరిస్తున్నారు అనే విషయంలో అధిష్టానం దృష్టిసారించినట్లు తెలుస్తోంది. వీటివల్ల పార్టీకి ఎంత లాభం, ఎంతవరకు నష్టం అనే విషయాలపై ఎప్పటికప్పుడు వారి కార్యకలాపాలను అధిష్టానం బేరీజు వేసుకున్నట్లు తెలుస్తోంది. మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా వారు చేస్తున్న ప్రతీ కామెంట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మునుగోడు అభివృద్ధి కోసం మళ్లీ పదవి త్యాగానికైనా వెనుకాడనని, అవసరమైతే ఉప ఎన్నిక తెస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మగూడెం చిమిర్యాల గ్రామంలో ఎమ్మె ల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి మాట్లాడుతూ.. 'వేల కోట్లు దోచుకునే వాళ్లకే పెద్ద పదవులు కావాలి, నేను అందరిలాగా పైరవీలు చేసి దోచుకునే వాడిని అయితే కాదు.గత ప్రభుత్వంలో 100 మంది ఎమ్మెల్యేలను మునుగోడు ప్రజల కాళ్లకాడికి తీసుకొచ్చిన చరిత్ర నాది. పదవి కంటే నాకు మునుగోడు ప్రజలే ముఖ్యం. నాకంటే జూనియర్లకు మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడి, పది సంవ త్సరాలు కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజల పక్షాన ప్రశ్నించి పదవి త్యాగం చేశా. పదవుల కోసం కాళ్లు పట్టుకునే రకం కాదు. కొందరు మంత్రి పదవి రాలేద ని మాట్లాడుతున్నానని అంటున్నారు.ఒకవేళ పదవి కావాలనుకుంటే ఎల్బీనగర్ నుంచి పోటీ చేసేవాడిని. మునుగోడు ప్రజల అభివృద్ధి కోసమే ఇక్కడి నుంచి పోటీ చేశా. పదవుల కోసం నేను ఎవరి ఇంటికి వెళ్లి బతిమలాడే రకం కాదు. నాకు కావాల్సింది ప్రజలు, వారి సంక్షేమమే. ప్రజలు తలదించుకునే పని ఎప్పటికీ చేయను. రాజగోపాల్‌రెడ్డి మా ఎమ్మెల్యే అని మునుగోడు ప్రజలు గర్వంగా తల ఎత్తుకునేలా వ్యవహరిస్తా' అని వ్యాఖ్యానించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో ఒక్క ఇల్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. నియోజకవర్గంలో లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి ఇప్పటికే ఐదు సబ్‌స్టేషన్లు ప్రారంభించామని, మరో పది సబ్‌స్టేషన్ల కోసం ప్రపోజల్స్ పంపించామని ఆయన తెలిపారు. నల్లగొండ జిల్లాలో మునుగోడు చాలా వెనుకబడి ఉన్నదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తనపైనా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంపైనా ఉందన్నారు. ఈ సందర్భంలో మౌనం వహించడం తప్ప గత్యంతరం లేదనే సత్యం తెలుసుకోవాలని ఆయన శ్రేయోభిలాషులు భావిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ టిక్కెట్ ఎవరికి...

హైదరాబాద్, ఆగస్టు 6,జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అధికార కాంగ్రెస్ పార్టీలో కాక రేపుతోంది. గ్రేటర్‌లో రెండో బైపోల్‌లో గెలిచి సత్తా చాటాలనుకుంటున్న కాంగ్రెస్‌కు ఆశావహుల వడపోత కష్టంగా మారుతోందట. ఒక్క బైపోల్ టికెట్ కోసం ఏకంగా పది మంది నేతలు పోటీ పడుతుండటంతో పాటు..అందులో రెండు మూడు వర్గాలుగా విడిపోయారట టికెట్ యాస్పిరెంట్స్.సీఎం రేవంత్ వర్గంగా ఇద్దరు నేతలు రంగంలోకి దిగుతుండగా.. అధిష్టానం మనుషులుగా మరికొందరు, పలువురు సీనియర్ మంత్రుల సన్నిహితులుగా ఇంకొందరు టికెట్ ఫైట్‌లో జోరు పెంచారట. ఈ నేపథ్యంలో టికెట్ దక్కేదెవరికి? జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ రేసుగుర్రం ఎవరనేది ఉత్కంఠ రేపుతోంది.ఇప్పటికే హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు మరో ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్‌లకు కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు అప్పగించింది. మంత్రులకు మరింత సహకారం అందించేందుకు ఒక్కొక్క మంత్రికి ముగ్గురు చొప్పున కార్పొరేషన్ ఛైర్మన్లకు బాధ్యతలు ఇచ్చింది. ఇంత సీరియస్‌గా ఫోకస్ పెట్టిన అధికార పార్టీ నుంచి టికెట్ దక్కించుకోవడానికి అనేక మంది నేతలు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు.జూబ్లీహిల్స్ లోకల్ లీడర్‌కే టికెట్ ఇస్తామన్న మంత్రి పొన్నం కామెంట్స్‌తో రచ్చ స్టార్ట్ అయింది. టికెట్ ఆశిస్తున్న ఫిరోజ్‌ఖాన్ మంత్రి పొన్నం కామెంట్స్‌ను తప్పుపట్టారు. ఏకంగా వయనాడ్, రాయ్‌బరేలీలో రాహుల్, ప్రియాంక లోకలా అంటూ ఫిరోజ్‌ఖాన్ ప్రశ్నించినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే పొన్నం లోకల్ కామెంట్ కారణంగానే మరో ఇద్దరు మంత్రులకు బైపోల్ బాధ్యతలు అప్పగించినట్లు కాంగ్రెస్ పార్టీలో గుసగుసలు వినిపిస్తోంది.జూబ్లీహిల్స్ బరిలో నిలిచేందుకు చాలామంది నేతలు పోటీ పడుతున్నా చివరికి నలుగురి నేతల మీదనే ప్రధానంగా ఫోకస్ నడుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అజారుద్దీన్, నవీన్ యాదవ్‌తో పాటు సీఎంకు అత్యంత సన్నిహితులైన ఫహీమ్ ఖురేషీ, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పేర్లు రేసులో వినిపిస్తున్నాయి.జూబ్లీహిల్స్ బైపోల్‌లో ఎంఐఎం మద్దతు కాంగ్రెస్‌కు కీలకంగా మారింది. దీంతో పతంగి పార్టీ పెద్దలకు నచ్చిన నేతకే హస్తం పార్టీ టికెట్ దక్కే అవకాశం కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ అయితే ఎంఐఎం సపోర్ట్ చేయకపోవచ్చన్న చర్చ నడుస్తోంది. ఒకవేళ కాదు కూడదని కాంగ్రెస్ అజారుద్దీన్‌ను బరిలోకి దింపితే..ఎంఐఎం పోటీకి నిలిచే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది.మైనార్టీని కాకుండా ఎవరిని బరిలో దింపినా తమకు అభ్యంతరం లేదని ఎంఐఎం చెప్తున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ మైనార్టీని బరిలో దింపితే?అతను గెలిస్తే ఏకంగా మంత్రి అయ్యే ఛాన్స్ ఉండటంతో ఎంఐఎం కీ రోల్ ప్లే చేస్తోందనే టాక్ నడుస్తోంది. దీంతో అజారుద్దీన్ విషయంలో కాంగ్రెస్ ఆలోచనలో పడిందంటున్నారు. ఇక మరో మైనారిటీ నేత సీఎం రేవంత్‌కు సన్నిహితుడైన ఫయిమ్ ఖురేషీకి అయితే ఎంఐఎం సపోర్ట్ చేసేందుకు రెడీగా ఉందంటున్నారు. కానీ ఈ మధ్య కాలంలో ఫయిమ్ ఖురేషీపై కొన్ని ఆరోపణలు వచ్చాయి. మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా వచ్చిన ఆరోపణల నేపథ్యంలో..ఫయిమ్‌కు సీఎం మద్దతు ఉన్నప్పటికీ సీనియర్లు విముఖత చూపుతున్నారట.ఇక జూబ్లీహిల్స్ టికెట్ రేసులో సీఎంకు అత్యంత సన్నిహితుడైన ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రోహిన్ రెడ్డి కూడా ఎన్నికల బరిలో నిలవాలని ఉవ్విళ్లూరుతున్నారట. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు కూడా ఉండటంతో టికెట్ దక్కించుకోవాలని గట్టి కసరత్తు చేస్తున్నారు. ఇక లోకల్ చంటిగా పేరొందిన నవీన్ యాదవ్ ఉప ఎన్నికల సీటు విషయంలో గంపెడాశలు పెట్టుకున్నారు.జూబ్లీహిల్స్‌లో టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలే చేస్తున్నారు. సామాజిక సమీకరణాల ప్రకారం కూడా కలిసొస్తుందని ఆశిస్తున్నారు. పార్టీ కూడా లోకల్ లీడర్లకే టికెట్ ఇవ్వాలని భావిస్తోందట. అందుకు అనుగుణంగా ఎన్నికల ఇంచార్జ్‌గా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీంతో మైనార్టీ నేతలను మినహాయిస్తే..రోహిన్‌రెడ్డి, నవీన్ యాదవ్ హైదరాబాద్ లోకల్ లీడర్లు. వీరిద్దరిలో ఎవరికి టికెట్ దక్కుతుందనేది హాట్ టాపిక్‌గా మారింది.

# పోలీస్ స్టేషన్ కు చేరిన టీచర్ల రచ్చ

అదిలాబాద్, ఆగస్టు 6, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే విద్యాశాఖ వివాదాస్పదంగా మారుతుంది. జిల్లాలో విద్యాశాఖ పరిపాలన తీరుపై విద్యా వర్గాల్లో చర్చ జరుగుతుంది. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా విద్యాశాఖ పనితీరులో మార్పు రాకపోగా పరస్పరం ఫిర్యాదులతో పంచాయితీ పోలీస్ స్టేషన్ వరకు చేరుకోవడం చేరడం విద్యాశాఖకు తీరని మచ్చగా మారుతుంది.జిల్లా విద్యాశాఖ అధికారి అందులో పని చేసే మరో అధికారి తమను కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నేత పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేయడం వివాదాలకు మరింత ఆద్యం పోసింది జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ పనితీరు రెండేళ్ల నుంచి ఏదో ఒక అంశం వివాదాస్పదంగా మారడంతో విద్యార్థుల భవిష్యత్తు విద్య అమలు తీరుపై ప్రభావాన్ని చూపెడుతుంది. గత ఏడాది విద్యా శాఖలో పనిచేసే ఉపాధ్యాయులు బిట్కాయిన్ వ్యాపారంలో చిక్కి ఐదుగురు అరెస్టు వరకు వెళ్లడం రాష్ట్రంలోని చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసింది 756 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి ఇందులో ప్రాథమిక పాఠశాలలు ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో తెలుగు ఇంగ్లీషు ఉర్దూ మరాఠీ మీడియం పాఠశాలలు ఉండగా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు కొందరు సదరు విధులకు హాజరు కాకుండా సంఘాల పేరుతో బయట వ్యాపారం చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. అప్పటి కలెక్టర్ ఉపాధ్యాయులకు ప్రతిరోజు లైన్ లోకేషన్ ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవలే దాన్ని అమలు చేయకపోవడంతో జిల్లాలు ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాల్లో బడులకు డుమ్మా కొడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నట్టు విద్యాశాఖ అధికారులు తెలుపుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారి తీరుపై సంఘాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం జరుగుతుం ది. జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలలను తనిఖీ చేసుకున్నప్పటికీ ఫలితాల్లో కూడా ఎలాంటి మార్పు కనిపించలేదు. రెండేళ్లుగా పదవ తరగతిలో నిర్మల్ జిల్లా రాష్ట్రస్థాయిలోని ప్రథమ స్థానంలో నిలపగా ఈ విద్యాశా ఖ అధికారి పని తీరు కారణంగా ఆస్థానం 15కు పడిపోయిందని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారుఇటీవలి నిర్వహించిన ఉపాధ్యాయుల సర్దుబాటులో విద్యాశాఖ అధికా రులు నిబంధనలకు వ్యతిరేకంగా సర్దుబాటు ప్రక్రియ వారు అనుకున్న వారికి చేసినట్టు చర్చ జరుగుతుంది. కొందరు ఉపాధ్యాయుల సంఘాల నేతల డిమాండ్ ను బట్టి వారికి అనుకూలమైన టీచర్లకు సర్దుబాటులో అవకాశం కల్పించారు కుంటాల మండలంలోని కల్లూరు లో ఇద్దరు ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు సర్దుబాటు చేయడంతో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చేసిన సంగతి తెలిసింది భైంసా మండలంలోని ఓ గ్రామంలో ఇద్దరు ఉపాధ్యాయులను వేరే పాఠశాల పంపడంతో వారు పాఠశాలకు తాళం వేశారు నిర్మల్ మండలంలోని తల్వేదా గ్రామంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘ నేతకు నిర్మల్ పట్టణంలోని కస్బా స్కూలుకు డిప్రెషన్ పై ఓరల్ రూపంలో పంపడంతో ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నట్టు తెలిసింది.జిల్లాలో మొత్తం 138 మందిని విద్యా శాఖ సర్దుబాటు చేయగా కొన్ని పాఠశాలలో విద్యార్థులు ఉన్నప్పటికీ విద్యాశాఖ దాన్ని పరిగణలోకి తీసుకోకుండా అక్కడ ఉపాధ్యా యులను వేరే పాఠశాలకు డిప్యూటేషన్ పంపడంపై విమర్శలు వస్తున్నాయి. మారుమూల పాఠశాలలు పనిచేసే ఉపాధ్యాయులు సర్దుబాట్లు బాగుందా మైదాన ప్రాంత పాఠశాలకు డిప్యూటేషన్ లపై పంపడంపై కొన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్రంగా మండిప డుతున్నాయి. కొన్ని సంఘాల ఉపాధ్యాయుల కు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని వారు డిఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇందులో బాగానే మూడు రోజుల క్రితం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయ నేతతో గొడవ జరిగి వివాదం ఏర్పడి పోలీస్ స్టేషన్ వరకు చేరుకుంది. ఉపాధ్యాయ సంఘ నేతపై జిల్లా విద్యాశాఖ అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేయడంతో ఆ నేత తలను కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద లిఖితపూర్వకంగా పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించడం విద్యాశాఖ గాడి తప్పుతున్నందుకు ప్రత్యేక నిదర్శనంగా చెప్పవచ్చు.విద్యాశాఖ అధికారి కూడా కొన్ని విషయాల్లో తాను చెప్పింది విదంగా కొన్ని ఉపాధ్యాయులను మానసికంగా వేధిస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రతిరోజు డీఈవో కార్యాల యంలో ఏదో ఒక పంచాయతీ నడుస్తుంది. కేజీబీవీ పాఠశాల తనిఖీల్లో కూడా కొందరికి అన్యాయం చేశారని కొందరు తప్పులు చేసిన పట్టించుకోవడంలేదని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారుజిల్లాలో విద్యాశాఖ పనితీరు వివాదాలకు కేంద్ర బిందువు కావడంతో కావడం తో ఆ ప్రభావం ఆ ప్రభావం అటు ఉపాధ్యాయులపై ఇటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై పడుతుంది. ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు అందరూ పేద విద్యార్థులకు కావడంతో ప్రభుత్వ పాఠశాల బలోపిత చేసినందుకు జిల్లా కలెక్టర్ వెంటనే చర్య తీసుకోవాలి. పాఠశాల లో నిరంతరంగా తనిఖీలు చేస్తున్న కలెక్టర్ అక్కడి లోపాలను గుర్తించినప్పటికీ చర్యలు చేపట్టడంలో కొంత జాప్యం చేయడం వలన విద్యాశాఖలో వివాదాలు రోజురోజుకు వివాదాలు ముదురుతు న్నాయి.జిల్లా విద్యాశాఖ అధికారి పైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ పనితీరుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సాధించాలి పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్న వారిపై దృష్టి సారించి చర్యలకు పూనుకుంటూనే విద్యాశాఖ గాడిలో పడే అవకాశం ఉంది. జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న జిల్లా అధికారులతో పాటు కొందరు అధికారు ల తీరుపై కూడా ప్రత్యేక దృష్టి విద్యా శాఖను గాడిలో పెడితేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ప్రజలు కోరుతున్నారు.

# ఆపరేషన్ లోటస్ స్టార్ట్...

మహబూబ్ నగర్, ఆగస్టు 6, పాలమూరు పాలిటిక్స్ ఒక్కసారిగా హీటెక్కాయి. జనరల్ ఎలక్షన్స్‌కు ఇంకా మూడేళ్ల సమయం ఉండగానే ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ అయ్యింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పొలిటికల్‌గా పట్టు సాధించేందుకు కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. ఇప్పటికే బీఆర్ఎస్‌లో రెండు వికెట్లు పడగా మరికొంత మంది లైన్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అంతగా కలిసి రాకపోయినా..పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫర్ఫామెన్స్ చూపించింది.మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణ విజయం సాధించగా..నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేసిన పోతుగంటి భరత్ కూడా గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచారు. ఇలా ఉమ్మడి పాలమూరులో బీజేపీకి కాస్త సానుకూల వాతావరణం ఉండటంతో అక్కడి నుంచే ఆపరేషన్ లోటస్‌ను స్టార్ట్ చేసిందట బీజేపీ. అయితే బీఆర్ఎస్‌లో ఉన్న పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకునే స్కెచ్ వేస్తున్నారు కమలం లీడర్లు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకోవాలని చూస్తోంది. ఉమ్మడి పాలమూరుకు సంబంధించి ఆపరేషన్ ఆకర్ష్ బాధ్యతను మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు అప్పగించారట. పాలమూరులో సీనియర్ నేత కావడం..పార్టీలకు అతీతంగా మంచి సత్సంబంధాలు ఉండటంతో చేరికలపై డీకే అరుణ ఫోకస్ పెట్టారట.ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్‌పై మొదట ఫోకస్ పెట్టారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. కమలం పార్టీ నేతలతో జరిపిన చర్చలు సక్సెస్ కావడంతో బీజేపీ గూటికి చేరేందుకు రెడీ అయ్యారు. ఈ నెల 9న రాఖీ పౌర్ణమి మంచి రోజు కావడంతో కాషాయ కండువా కప్పుకోవాలని గువ్వల డిసైడ్ అయ్యారు. ఇక అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం కూడా బీజేపీ గూటికి చేరుతున్నారు.ఈ ఇద్దరు నేతల చేరికతో పాలమూరులో ఆపరేషన్ ఆకర్ష్‌కు శ్రీకారం చుట్టాలని భావిస్తోంది కమలం పార్టీ. వీరితో పాటు మరికొంత మంది నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు మర్రిజనార్ధన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో బీజేపీ నేతలు టచ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే జైపాల్ యాదవ్, మర్రి జనార్ధన్‌రెడ్డి మాత్రం పార్టీ మారే ప్రసక్తే లేదని చెప్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.మహబూబ్‌నగర్ పార్లమెంట్‌పై కూడా బీజేపీ ఫోకస్ పెట్టిందట. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ సెగ్మెంట్ కొడంగల్ ఇదే పార్లమెంట్ పరిధిలో ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో హోరాహోరీగా సాగిన పోరులో డీకే అరుణ బీజేపీ ఎంపీగా గెలిచారు. అయితే మహబూబ్‌నగర్ ఎంపీ పరిధిలోనూ..కొందరు బీఆర్ఎస్ నేతలతో కమలనాథులు సంప్రదింపులు స్టార్ట్ చేశారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని మొదటగా తమవైపు తిప్పుకోవాలని అనుకుంటున్నారట.ఆ తర్వాత మిగతా నియోజకవర్గాలపై కూడా ఫోకస్ పెట్టేలా ప్రణాళికలు రచిస్తోందట కమలం పార్టీ. దక్షిణ తెలంగాణలో బీజేపీకి కాస్త సానుకూల వాతావరణం ఉన్న పాలమూరులో పట్టు సాధించేందుకు బీజేపీ పెద్ద స్కెచ్చే వేసిందంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడంతో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని చెప్పుకునే ప్లాన్‌లో ఉందట కాషాయ దళం. నడిగడ్డ సెంట్రిక్‌గా కమలనాథులు వేస్తున్న స్కెచ్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి మరి.

# మోడల్ టీచర్లపై ఎందుకీ వివక్ష

నిజామాబాద్, ఆగస్టు 6, వారు అందరిలాగా ప్రభుత్వ ఉద్యోగులే. కానీ జీతాల విషయానికొస్తే మాత్రం రాష్ట్ర ప్రభుత్వం వారిని వేరుగా చూస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ టీచర్లందరికీ ఒక విధానం.. మోడల్ స్కూల్ టీచ ర్లకు మాత్రం మరో విధానం.. అవును ఇది నిజమే. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటో తారీఖున జీతాలు పడితే రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో పనిచేసే టీచర్లకు మాత్రం జీతాలు ఎప్పుడు పడతాయో తెలియదు.జీతాలు తమ ఖాతాల్లో ఏ తేదీనా జమ అవుతాయనేది వారికి తెలియదు. ప్రభుత్వ ఉపాధ్యాయుల్లాగా మోడల్ స్కూల్ టీచర్లు కూడా విద్యాశాఖ కిందే పనిచేస్తున్నారు. కానీ వాళ్ల లాగా వీరికి సమయానికి వేతనాలు పడడంలేదు. జూలై నెల జీతం ఇప్పటివరకు ఇంకా అందనేలేదుప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 194 మోడల్ స్కూళ్లలో 2,800 మంది వరకు టీచర్లు పనిచేస్తున్నారు. వీరిలో ప్రిన్సిపాళ్లు, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు, ట్రైనీ గ్రాడ్యుయేట్ టీచర్లు ఉన్నారు. వీరంతా ఇతర ప్రభుత్వ స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయుల తరహాలో రెగ్యులర్ ఉద్యోగులే. ఈ పాఠశాలల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీ ష్ అందుతోంది.అప్పటి యూపీఏ ప్రభుత్వంలో 2013లో మోడల్ స్కూళ్లను ఏర్పాటు చేశారు. 2013 నుంచి ఇప్పటివరకు ఇందులో పనిచేసే ఉపాధ్యాయులకు జీతాలు టైంకి అందడంలేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెలా 10 నుంచి 15వ తేదీ వరకు జీతాలు జమవుతున్నాయి. ఒక్కో సారి 20వ తేదీ వరకు వేచి చూడాల్సిందే. గత పన్నెండేళ్ల నుంచి ఇదే తంతు.ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలిస్తున్నామన్న సర్కారు హామీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు అమలుకు నోచుకోవడంలేదు. ఈ నెలలో అసలే హాలిడేలు, పండగలు ఎక్కువగా ఉన్నాయి. ఈనెల 8న వరలక్ష్మి వ్రతం. ఆ రోజు ఆప్షనల్ హాలిడే. 9వ తేదీన రెండో శనివారం, రాఖీ పండగ ఉంది. ఇది ఎంతో ప్రత్యేకం. ఈ రోజు ఎన్నో అవసరాలు, ఖర్చులు ఉంటాయి. ఇక ఈనెల 10న ఆదివారం. ఒకవేళ వేతనాలు ఇవ్వాల్సి వస్తే నేడు లేదా రేపు ఇవ్వాల్సి ఉంటుంది.లేదంటే ఈనెల 11 నుంచి 15లోపు తర్వాతనే. అప్పుడు కూడా కుదరకుంటే ఇక 20 వరకు వేచి చూడాల్సిందే. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం, 16న శ్రీకృష్ణాష్టమి ఉంది. ఇలా ఈనెలలో పండుగలుండటంతో కుటుంబ అవసరాల కోసం వేతనాలు వస్తాయో లేదోనని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు సరైన వేళకు రాక.. బ్యాంక్ ఈఎంఐలు చెల్లించలేక, చెక్‌బౌన్స్ అయి, సిబిల్ స్కోర్ పడిపోయి మోడల్ స్కూళ్ల టీచర్లు అవస్థలు పడుతున్నారు.ఇతర ఉపాధ్యాయులు, అధ్యాపకుల తరహాలో మేము రెగ్యులర్ ఉపాధ్యాయులమైనా ఇప్పటివరకు మాకు వేతనాలు అందలేదు. 2013 నుంచి సమయానికి వేతనాలు అందడంలేదు. ఈఎంఐలు కట్టలేక 90 శాతం మంది ఉపాధ్యాయుల సిబిల్ స్కోర్ పడిపోయింది. బ్యాంకులు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంలేదు. రుణాలు ఇస్తలేరు.మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం 010 పద్దు కింద తమను చేర్చి ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఇలా ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఒక్క రూపాయి కూడా మాకు ఎక్కువ రాదు. ఏపీలో మోడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్దు కింద వారికి ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నారు. మనదగ్గర కూడా మెర్జ్ చేయాలి. లేదంటే ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా సెప్టెంబర్‌లో ఉద్యమానికి సిద్ధమవుతాం.

# అమరావతిలో పెరిగిన రియల్ ఎస్టేట్

విజయవాడ, ఆగస్టు 6, అమరావతి రాజధానినిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చాలా రకాల ప్రాజెక్టుల పనులు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నాయి. మరోవైపు ప్రైవేటు కంపెనీలు సైతం తమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం పార్లమెంటులో చట్టం చేసేందుకు సిద్ధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి రాజధానికి గతంలో ఎదురైన పరిణామాలు? భవిష్యత్తులో ఎదురు కాబోవని అంతా భావిస్తున్నారు. ఇటువంటి తరుణంలో అమరావతి రాజధాని లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడం విశేషం. పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమరావతి వైపు వస్తున్నారు. ముఖ్యంగా




గుంటూరు తో పాటు కృష్ణా జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది. 2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీఅందరి అభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. దీంతో అమరావతి రాజధాని ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు భారీగానే సాగాయి. పెద్ద ఎత్తున వెంచర్లు కూడా పడ్డాయి. అంతేకాదు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి కూడా అనేకమంది వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేయడం ప్రారంభించారు. వెంచర్లలో ప్లాట్లను కూడా కొనుగోలు చేశారు. దీంతో అప్పట్లో రియల్ ఎస్టేట్ భారీ స్థాయిలో ముందుకు సాగింది. పొరుగు రాష్ట్రాలకు ధీటుగా ముందుకు సాగింది. కానీ 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సీన్ మారింది. మూడు రాజధానుల అంశం తెరపైకి రావడంతో ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రశ్నార్థకంగా మారింది. కనీస కార్యకలాపాలు నిలిచిపోవడంతో అమరావతి అటవీ ప్రాంతంగా మారిపోయింది. రియల్ ఎస్టేట్ రంగం అమాంతం పడిపోయింది. ఆ రంగంలో పెట్టుబడులు పెట్టినవారు తీవ్రంగా నష్టపోయారు.వాస్తవానికి జగన్ మోహన్ రెడ్డి సైతం అమరావతి రాజధానిని కొనసాగిస్తారని అంతా భావించారు. కానీ ఆయన అనూహ్యంగా చంద్రబాబును దృష్టిలో పెట్టుకుని మూడు రాజధానులు అంశాన్ని తెరపైకి తెచ్చారు. 2020లో మూడు రాజధానుల ప్రతిపాదన చేయడంతో ఒక్కసారిగా అమరావతిలో రియల్ ఎస్టేట్ పడిపోయింది. ఆ తరువాత వ్యాపార వర్గాలు హైదరాబాదును ఎంచుకోవడంతో అక్కడి ప్రభుత్వం వ్యాపారులను స్వాగతించింది. అప్పట్లోనే ఏపీలో జగన్ ఉంటే తమ వ్యాపారాలు బాగుంటాయని తెలంగాణ పాలకులు వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. గత ఐదు సంవత్సరాల్లో అమరావతిలో ఒక్క ఇటుక కూడా వెయ్యలేదు. దీంతో దాదాపు 50 వేల ఎకరాల భూములు అడవిలా మారిపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టింది. వాస్తవానికి టీడీపీ కూటమి వచ్చిన వెంటనే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుందని అంతా భావించారు. అయితే హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగం విస్తృతికి అక్కడి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. దీంతో తొలి ఏడాదిలో అమరావతి వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చూడలేదు. దీనిని గుర్తించిన సీఎం చంద్రబాబు అమరావతిని విస్తరించి ప్రయత్నాలను చేసి చూపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం అమరావతిలో ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్లు భారీ ఎత్తున కనిపిస్తున్నాయి. వందలాది, వాహనాలు యంత్రాలు, కార్మికులు, ఉద్యోగులతో కళకళలాడుతూ కనిపిస్తోంది. ప్రస్తుతం తుళ్లూరు, వెంకటాయపాలెం, మంగళగిరి ప్రాంతాల పరిధిలో రోజుకు కనీసం 20 నుంచి 30 రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికైతే అమరావతిలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకోవడం విశేషం.

# గేమ్ ఛేంజర్ గా సూపర్ సిక్స్

విజయవాడ, ఆగస్టు 6,ఆయన అభివృద్ధి జపమే చేస్తారు. సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేయలేరు. సాధ్యం కాని హామీలిచ్చారు. బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ అంటూ గగ్గోలు పెట్టింది అపోజిషన్. కానీ ఫస్ట్ టైమ్ టీడీపీ హిస్టరీలోనే కాదు..సీఎంగా చంద్రబాబు ట్రాక్ రికార్డులోనూ..ఈసారి సంక్షేమానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నారు. పలానా స్కీమ్ అమలు అంత ఈజీ కాదు. ఏం చేసినా ఇంప్లిమెంట్ చేయలేరన్న భావించిన పథకాలను కూడా ఒక్కొక్కటి ఇచ్చుకుంటూ పోతున్నారు చంద్రబాబు. చంద్రబాబు అంటే ఓన్లీ డెవలప్‌మెంట్ మాత్రమేనని ఉండే ట్యాగ్‌లైన్‌ను మార్చేస్తున్నారు. ఆడా ఉంటా..ఈడా ఉంటా అన్నట్లుగా ఇటు అభివృద్ధి..అటు సంక్షేమం రెండూ చేస్తా అంటున్నారు. రెండింటిని బ్యాలెన్స్ చేస్తానని చేతలతో ప్రూవ్ చేస్తున్నారు సీఎం చంద్రబాబు. అపోజిషన్ విమర్శలకు అమలుతోనే సమాధానం చెబుతూ వస్తున్నారు.అస్సలు అమలు చేయలేరు. సాధ్యం కాదు. ఖజానా ఖాళీగా ఉంది. ఈ స్కీమ్ అమలు చేయాలంటే అన్ని కోట్లు కావాలి. ఆ స్కీమ్ ఇంప్లిమెంట్ చేయాలంటే ప్రభుత్వ ఆస్తులు అమ్మినా సరిపోవు అంటూ..ఎక్కడా లేని లెక్కలన్నీ వేసింది అపోజిషన్. పైగా బాబు అంటే అభివృద్ధి పేరుతో కాలం వెళ్లదీస్తారు తప్ప..సంక్షేమం జోలికి వెళ్లరని..పేదోడికి సాయం చేయడం ఆయన డిక్షనరీలోనే లేదని గాయిగత్తర లేపింది వైసీపీ. కానీ తనకంటూ ఓ స్టైల్ ఉందని.. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే తన స్పెషాలిటీ అంటూ సంక్షేమానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు.టీడీపీ హిస్టరీలోనే అతి పెద్ద సంక్షేమ పథకం తల్లికి వందనం స్కీమ్‌తో ప్రతి ఇంటికి చేరువైంది కూటమి సర్కార్. ఆ తర్వాత అమలు సాధ్యం కాదని..రైతులకు సాయం చేయలేరని నమ్ముకున్న వైసీపీకి మరోసారి షాక్ ఇచ్చారు సీఎం చంద్రబాబు. ఏకంగా అన్నదాత సుఖీభవ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేసి రైతు రాజ్యంగా చెప్పుకుంటున్నారు. అధికారంలో వచ్చిన తొలినాళ్లలోనే పెన్షన్‌ను 4వేలకు పెంచి ప్రతీ నెల ఫస్ట్‌నే ఇస్తున్నారు.ఈ మూడు స్కీమ్స్ విషయంలో అపోజిషన్‌తో పాటు అందరి అంచనాలను చంద్రబాబు తలకిందుకులు చేశారనే చెప్పాలి. వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు ఇచ్చి పేదలకు దగ్గరైంది కూటమి సర్కార్. ఇక తల్లికి వందనమే తమ ఆయుధమకున్న వైసీపీకి..ఆ స్కీమ్ ఇంప్లిమెంట్‌తో తన థర్టీ ఇయర్స్ ఎక్స్‌పీరియన్స్ ఏంటో చూపించారు చంద్రబాబు. నీకు పదిహేను..నీకు పదిహేను..నీకు పదిహేను..అంటూ వైసీపీ అధినేతతో సహా ఆ పార్టీ నేతలు చేసిన విమర్శలకు ఆన్సర్ ఇచ్చేసింది కూటమి సర్కార్. ట్రోలింగ్స్‌కు, అపోజిషన్ అటాక్‌కు అసలు సిసలు సమాధానం స్కీమ్ అమలుతోనే ఇచ్చినట్లు అయింది.అయితే సంక్షేమ పథకాలను చంద్రబాబు అమలు చేయరు, ఆయనకు ఆ ట్రాక్ రికార్డు అన్నది లేదంటూ విపక్ష వైసీపీ పదే పదే చేసిన విమర్శలకు సరైన బదులునే చంద్రబాబు ఇచ్చారని అంటున్నారు. దేశంలోనే ఎక్కడా ఎవరూ చేయని విధంగా ఆ మాటకు వస్తే టీడీపీ చరిత్రనే తిరగరాసేలా పెద్ద పెద్ద స్కీమ్‌లను ఇంప్లిమెంట్ చేసి చూపిస్తున్నారని అంటున్నారుమామూలుగా అయితే అధికార పక్షం హామీలు అమలు చేయకపోతేనే అపోజిషన్‌కు అస్త్రంగా మారే అవకాశం ఉంటుంది. అలా చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తమకు ఈజీగా దొరికిపోతారనుకున్న వైసీపీకి ఒక్కో స్కీమ్ ఇంప్లిమెంట్‌తో ఝలక్ ఇస్తున్నారు చంద్రబాబు. అభివృద్ధికే బాబు అంబాసిడర్ అని అనుకునే వారికి సంక్షేమానికి కూడా తాను అసలైన చిరునామా అని అనిపించుకుంటున్నారన్న చర్చ జరుగుతోంది.ప్రతిపక్షానికి ఎజెండా లేకుండా.. అస్త్రాలన్నింటినీ లాగేసుకుంటున్నారు చంద్రబాబు. దీంతో వైసీపీ కూడా రూట్ మార్చిందంటున్న చర్చ జరుగుతోంది. ప్రభుత్వం పథకాలు ఇవ్వడం లేదన్న విమర్శల కంటే..తమ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని..రాజకీయంగా వేధిస్తున్నారని..రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయని వైసీపీ కొత్త రాగం అందుకుందన్న టాక్ వినిపిస్తోంది.తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ స్కీమ్‌ల అమలుతో కూటమి సర్కార్‌పై పాజిటివ్ టాక్ పెరుగుతుందనే చెప్పొచ్చు. అసలు ఇవ్వరన్న ప్రచారం నుంచి ఇస్తారన్న ప్రచారం దాకా..ఇచ్చేవరకు తీసుకొచ్చిన పథకాలు..ప్రతీ ఇంటికి చేరుతున్నాయంటున్నారు. దీంతో వైసీపీ మరో దారిలో కూటమిని పబ్లిక్‌లో నెగెటివ్ చేసే స్కెచ్ వేసిందన్న టాక్ నడుస్తోంది.అయితే చంద్రబాబు మాత్రం సంక్షేమానికి ఇస్తున్న ప్రయారిటీ చూస్తుంటే..ఇదో పెద్ద ప్లానే వేశారన్న చర్చ అయితే నడుస్తోంది. స్కీమ్‌ల విషయంలో జనం నుంచి వ్యతిరేకత రాకముందే ఓ పథకాన్ని అమలు చేసుకుంటూ పోతున్నారు. ఇక చంద్రబాబుకు ఆల్రెడీ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అన్న పేరు ఉండే ఉంది. అటు అభివృద్ధి, అటు సంక్షేమం రెండూ బ్యాలెన్స్ చేస్తుండటంతో..ఇప్పుడున్న పరిస్థితుల్లో కూటమి హవాకు ఢోకా ఉండకపోవచ్చన్న టాక్ వినిపిస్తోంది. అయితే వైసీపీ మాత్రం స్కీమ్‌ల ఇంప్లిమెంట్‌లో లూప్‌హోల్స్ వెతికే పనిలో పడింది




# ఆగస్టు 19నుంచి పీ4

తిరుపతి, ఆగస్టు 6, ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఆగస్ట్ 19 నుంచి ఏపీలో పీ-4 కార్యక్రమం అమలు కానుంది. ఈ విషయాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పీ-4 కార్యక్రమం కింద ఇప్పటికే మార్గదర్శులు, బంగారు కుటుంబాల ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఇప్పటి వరకూ సుమారుగా లక్ష మంది మార్గదర్శులను, 9 లక్షల 37 వేల బంగారు కుటుంబాలను ఏపీ ప్రభుత్వం గుర్తించింది. అయితే మార్గదర్శుల ఎంపికలో బలవంతం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.ఆగస్ట్ 19 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త కార్యక్రమం అమల్లోకి రానుంది. ఆగస్ట్ 19 నుంచి పీ-4 కార్యక్రమం అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. పీ-4 కార్యక్రమం అమలుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయం వేదికగా జరిగిన సమీక్షా సమావేశంలో సీఎంతో పాటుగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదరిక నిర్మూలన కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం కింద బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని వివరించారు. అలాగే మార్గదర్శుల ఎంపికలో వ్యతిరేకత రాకుండా చూడాలని చంద్రబాబు సూచించారు.మరోవైపు పీ-4 కార్యక్రమం కింద సంపన్న వర్గాలలోని తొలి 10 శాతం మంది.. అట్టడుగున ఉన్న 20 శాతం వర్గాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పడటమే దీని ముఖ్య ఉద్దేశం. దత్తత తీసుకునే వారిని మార్గదర్శులు అని.. పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా పేర్కొంటారు. అయితే మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. మార్గదర్శులుగా మారాలని ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అధికారులను ఆదేశించారు. మంచి పనులను అడ్డుకునేందుకు కొంతమంది ప్రయత్నిస్తారని.. ప్రజలలో వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. అప్పట్లో జన్మభూమి, శ్రమదానం చేపట్టిన సమయంలోనూ ఇలాంటి సమస్యలు ఎదుర్కొన్నట్లు చంద్రబాబు గుర్తు చేశారు.మరోవైపు బంగారు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. బంగారు కుటుంబాలకు యథాతథంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుతుందని.. అలాగే పీ-4 కార్యక్రమం కింద అదనపు సాయం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాలను ఎంపిక చేసినట్లు చంద్రబాబు తెలిపారు.

# పవర్ బ్రోకర్ గా వెంకటేష్ నాయుడు

తిరుపతి, ఆగస్టు 6, వెంకటేష్ నాయుడు మామూలోడు కాదు. అన్ని పార్టీలు, సినిమా వాళ్లతో అతనికి సంబంధాలున్నాయని ఫొటోలు వెల్లడిస్తున్నాయి. అతను ఒక పవర్ బ్రోకర్ గా చెబుతున్నారు. వెంకటేష్ నాయుడు ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద దుమారం రేపుతున్నాడు. రెండు రోజులుగా ఇతని చుట్టూనే రాజకీయం నడుస్తోంది. అటు వైసీపీకి ఇటు టీడీపీ మధ్య మాటల యుద్ధానికి కేంద్ర బిందువు అయ్యాడు.చెవిరెడ్డి అనుచరుడిగా ప్రచారం జరుగుతోన్న ఈ వెంకటేష్‌నాయుడు, రెండు రోజుల క్రితం నోట్ల కట్టలను లెక్కిస్తున్న వీడియో వైరల్ అయింది. దాదాపు 35 కోట్ల రూపాయల నగదు ను లెక్కించే వీడియో బయటపడటంతో ఎవరీ వెంకటేశ్ నాయుడు అన్న చర్చ జరుగుతుంది. వెంకటేశ్ నాయుడు చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి. అతను ప్రయివేటు ఫ్లైట్ లలో తిరుగుతూ పారిశ్రామికవేత్తలకు కావాల్సిన పనులు చేయించిపెడుతుంటాడు. ఎవరు అధికారంలో ఉంటే వారితో ఫోటోలు దిగడంతో పాటు వారిని మంచి చేసుకోవడం వెంకటేష్ నాయుడు కు వెన్నతో పెట్టిన విద్య. అయితే వెంకటేష్ నాయుడు లెక్కిస్తున్న 35 కోట్ల రూపాయల క్యాష్ ఎవరికి చెందిందన్న దానిపై లోతుగా సిట్ అధికారులు విచారిస్తున్నారు. లిక్కర్ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అనుచరుడుగా ఉన్నారు. రెండు వేల నోట్లు ఉండటంతో... కానీ ఈ నోట్ల కట్టల్లో రెండు వేల రూపాయల నగదు కూడా ఉండటంతో ఇది ఎప్పుడు తీసిన వీడియో అన్న దానిపై చర్చ జరుగుతుంది. రెండు వేల కోట్ల రూపాయల నోట్ల రద్దయిన తర్వాత తీసిన ఫొటోనా? అంతకు ముందు తీసిన ఫొటానా? అని అనుమానిస్తున్నారు. ఎన్నికలకు ముందు నందిగామలో పట్టుబడిన క్యాష్ కూడా వెంకటేష్ నాయుడు నిందితుడిగా ఉన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కు సంబంధించిన నగదా? లేక మరైదనా క్యాషా? అన్న కోణంలో సిట్ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, సెలబ్రిటీలతో సత్సంబంధాలు పెంచుకుంటూ నగదును మళ్లించడంలో వెంకటేష్ నాయుడు దిట్టగా పేరుపొందారంటున్నారు. ఎవరు అధికారంలో ఉంటే...? 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే వైసీపీ నేతలకు వెంకటేష్ నాయుడు చేరువయ్యాడు. వారికి అనుకూలంగా పనిచేశాడంటున్నారు. తర్వాత 2024లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే టీడీపీ నేతలతో కూడా కలసి తిరగడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. వారితో కూడా దిగిన ఫొటోలు ఇప్పుడు వైసీపీ సోషల్ మీడియాలో పెడుతున్నారు.లిక్కర్ డబ్బులను దాచడం, తరలించడంలో వెంకటేష్ నాయుడు కీలకపాత్ర పోషించారనీ, చెవిరెడ్డి సహా వైసీపీలో కీలక నేతలతో ఆయనకు సంబంధాలు ఉన్నాయనీ టీడీపీ విమర్శలు చేస్తోంది. అయితే టీడీపీ విమర్శలకి వైసీపీ రివర్స్ ఎటాక్ స్టార్ట్ చేసింది.కేవలం వైసీపీ నేతలతోనే కాదు, టీడీపీ సహా పలు పార్టీల కీలక నేతలతో ఈ వెంకటేష్ నాయుడు ఫోటో దిగాడు. కేంద్ర మంత్రులు, టీడీపీ నాయకులు, బీఆర్ఎస్ కీలక నేతలతో పాటు జగన్‌తోనూ ఫోటోలు దిగారాయన. ఈ ఫోటోలను విడుదల చేసి.. టీడీపీకి కౌంటర్ ఇస్తోంది వైసీపీ.వెంకటేష్ నాయుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ అందరితోనూ సన్నిహితంగా ఉంటారని వైసీపీ చెప్తోంది. అతని వ్యాపారానికి సంబంధించిన డబ్బును.. లిక్కర్ డబ్బు అంటూ ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. అది లిక్కర్ డబ్బు అయితే, ఎన్నికల్లో పంచింది అయితే, 2 వేల రూపాయల నోట్లు ఎందుకు ఉంటాయని వైసీపీ ప్రశ్నిస్తోంది. అయితే.. వెంకటేష్‌నాయుడికి వైసీపీతోనే లింకులు ఉన్నాయని అధికార కూటమి వాదిస్తోంది.దీంతో అసలు లిక్కర్ వివాదం కాస్తా పక్కకు వెళ్లి.. వెంకటేష్ నాయుడు ఎవరి అనుచరుడు అనే చర్చ నడుస్తోంది. మీవాడు అంటే మీ వాడు అంటూ వైసీపీ టీడీపీ విమర్శలు చేసుకుంటుంటే ఎవరి వాడో త్వరలో కోర్టులో తెలుస్తుందని అంటోంది సిట్.అయితే ఇతను ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నేతలతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని పనులు చేయించుకుంటూ, చేసి పెడుతూ వారికి లబ్ది చేకూరుస్తుంటాడన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వెంకటేష్ నాయుడు ను విచారిస్తే తప్ప పూర్తి విషయాలు వెలుగుచూసే అవకాశాలు లేవంటున్నారు. అయితే ఇతని బ్యాక్ గ్రౌండ్ చూసి పోలీసు అధికారులే బిత్తరపోతున్నారు. రాజకీయ నేతలతో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు. మొత్తం మీద భారీ నగదుతో ఉన్న వెంకటేష్ నాయుడు వీడియో వైరల్ గా మారింది

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

తిరుమల,తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్., కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర., ప్రముఖ సినీ నటి రమ్యకృష్ణ వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా? ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# ఆగస్ట్ 25 నుంచి ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

నెల్లూరు, ఆగస్టు 6,ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్య గమనిక.. ఏపీలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఆగస్ట్ 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఏపీ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డు మీద రేషన్ కార్డు నంబరు, రేషన్ షాపు నంబరు.. వెనుక వైపున కుటుంబ సభ్యుల వివరాలు ముద్రిస్తారు. రేషన్ డీలర్ల దగ్గర ఉన్న ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్మార్ట్ రేషన్ కార్డు మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలు, రేషన్ సరుకుల వినియోగ వివరాలు తెలుస్తాయి. మరోవైపు రాష్ట్రంలోని కోటి 46 లక్షల కుటుంబాలకు ఆగస్ట్ 25 నుంచి ఆగస్ట్ 31 వరకూ స్మార్ట్ రేషన్ కార్డులు ఉచితంగా పంపిణీ చేయనున్నారు.ఈ విషయాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నవారితో పాటుగా.. కొత్తగా బియ్యం కార్డులు పొందుతున్న వారికి కూడా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ఆగస్ట్ 25వ తేదీ నుంచి ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరగనుంది. స్మార్ట్ రేషన్ కార్డుల మీద ఎలాంటి రాజకీయ నేతల ఫోటోలు ఉండవని.. కేవలం కుటుంబసభ్యుల వివరాలు, కుటుంబ యజమాని ఫోటో మాత్రమే ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు. ఇక స్మార్ట్ రేషన్ కార్డులు ఏటీఎం కార్డుల సైజులో ఉంటాయి. దీంతో ఎక్కడికైనా జేబులో పెట్టుకుని తీసుకెళ్లేందుకు వీలవుతుంది.ఏపీ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డు మీద రేషన్ కార్డు నంబరు, రేషన్ షాపు నంబరు.. వెనుక వైపున కుటుంబ సభ్యుల వివరాలు ముద్రిస్తారు. రేషన్ డీలర్ల దగ్గర ఉన్న ఈ-పోస్ యంత్రాల సహాయంతో స్మార్ట్ రేషన్ కార్డు మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలు, రేషన్ సరుకుల వినియోగ వివరాలు తెలుస్తాయి. మరోవైపు రాష్ట్రంలోని కోటి 46 లక్షల కుటుంబాలకు ఆగస్ట్ 25 నుంచి ఆగస్ట్ 31 వరకూ స్మార్ట్ రేషన్ కార్డులు ఉచితంగా పంపిణీ చేయనున్నారు.భారీగా సుంకాలు పెంచుతానని మరోసారి బెదిరింపులుమరోవైపు మే 7వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అలాగే మార్పులు, చేర్పుల కోసం అవకాశం కల్పించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం చెప్తోంది. ఇక కొత్త రేషన్ కార్డు దరఖాస్తు స్టేటస్ చెక్ చేసుకోవడానికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇందుకోసం ఏపీ సేవా పోర్టల్ అధికారిక వెబ్‌సైట్ సందర్శించాలి. ఈ సైట్‌ను ఓపెన్ చేసి.. హోమ్ పేజీలో ఉన్న ఆ తర్వాత రేషన్ కార్డు దరఖాస్తు చేసిన సమయంలో ఇచ్చిన నంబర్‌ను నమోదు చేయాలి. ఆ తర్వాత కింద క్యాప్చాను నమోదు చేసి సెర్చ్ మీద క్లిక్ చేస్తే రేషన్ కార్డు స్టేటస్ కనిపిస్తుంది. రేషన్ కార్డు దరఖాస్తు ఏ దశలో ఉందనే వివరాలు తెలియటంతో పాటుగా.. పెండింగ్ ఉంటే.. ఎవరి వద్ద పెండింగ్‌లో ఉందో తెలుస్తుంది. అలాగే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా రేషన్ కార్డు స్టేటస్ తనిఖీ చేసుకునే వీలుంది.

# స్కిల్లింగ్ డ్రైవ్ లో 250కు పైగా కంపెనీలు


ఒంగోలు, ఆగస్టు 6,దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్లింగ్ డ్రైవ్ గా ఇది రికార్డులకెక్కబోతుండటం విశేషం. ఈ స్కిల్లింగ్ డ్రైవ్ లో 250కు పైగా కంపెనీలు భాగస్వామ్యం కాబోతున్నాయి. గ్రీన్ ఎనర్జీ.. శక్తి వనరుల విషయంలో ప్రపంచ వ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు జరుగుతున్న రోజులివి. పునరుత్పాదక శక్తి వనరులపై ప్రపంచం ఆధారపడుతోంది. అదే సమయంలో గ్రీన్ ఎనర్జీ కూడా సరికొత్త ఒక విప్లవానికి నాంది పలుకుతోంది. ఈ గ్రీన్ ఎనర్జీ విషయంలో ఏపీ ముందు వరుసలో ఉండటం విశేషం. ఇందులో భాగంగానే తాజాగా స్కిల్లింగ్ డ్రైవ్ నిర్వహణకు ఏపీని ఎంపిక చేసుకున్నారు. సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్ గా ఏపీ అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ డ్రైవ్ ను నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో హై-ఇంపాక్ట్ ప్యానెల్ డిస్కషన్స్ జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. సోలార్, విండ్ పవర్ పరిశ్రమలకు చెందిన దిగ్గజాలు, శిక్షణ సంస్థలు, ప్రభుత్వ ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. డిమాండ్ ఆధారిత, పరిశ్రమల అవసరాలకు తగ్గ వర్క్ ఫోర్స్ అభివృద్ధికి రోడ్‌మ్యాప్ ను వారు రూపొందిస్తారు. ప్రైవేట్ సెక్టార్ గ్రీన్ స్కిల్లింగ్ టాస్క్‌ఫోర్స్ ను కూడా ప్రారంభిస్తారు. వర్క్ ఫోర్స్ కి డిమాండ్ ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీకి డిమాండ్ పెరుగుతోంది, దీంతో ఈ రంగంలో నిపుణులైన ఉద్యోగులకు కూడా డిమాండ్ ఉంది. అందుకే డిమాండ్ ఉన్న ఈ రంగంలో పరిశ్రమల ఏర్పాటుతోపాటు, దానికి అవసరమైన నిపుణులను తయారు చేసేందుకు ఏపీ ప్రభుత్వం చొరవ తీసుకుంటోంది. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు స్కిల్లింగ్ డ్రైవ్ నిర్వహించేందుకు సిద్ధమైంది. గ్రీన్ ఎనర్జీ కంపెనీలు కూడా ఇందులో భాగస్వాములు కావడం విశేషం. గ్రీన్ ఎనర్జీ రంగానికి అవసరమైన నిపుణుల కొరత లేకుండా చేసేందుకు కంపెనీలు చొరవ చూపుతున్నాయి. ఆ చొరవకు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహన్నిస్తోంది.

# పవర్ హౌస్ ఎనర్జీ కోసం వీటిని తప్పకుండా తినండి!




భారతీయ వంటకాల్లో రొయ్యలకు ప్రత్యేక స్థానం ఉంది. వాటి రుచి, పోషక విలువలతో ఎంతోమందికి రొయ్యలు అంటే బాగా ఇష్టం ఉంటుంది. రొయ్యలు రోగనిరోధక శక్తిని పెంచే కీలకమైన పోషకాలతో నిండి ఉంటాయి. రొయ్యల్లో అధిక స్థాయిలో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అందుకే, ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నవారికి ఇవి ఆహారంలో మంచి ఎంపిక. ప్రోటీన్ పుష్కలంగా మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన శరీరానికి కావలసినంత ప్రోటీన్ ఉండాలి. శరీర కణజాల నిర్మాణానికి, వాటి మరమ్మతులకు ప్రోటీన్ చాలా అవసరం. రొయ్యల్లో పుష్కలంగా ప్రోటీన్ లభిస్తుంది. ఇది కండరాలను బలోపేతం చేయడానికి, శరీర పనితీరును మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. మీ రోజువారీ ప్రోటీన్ అవసరాలను తీర్చడానికి రొయ్యలు చాలా బాగా పనిచేస్తాయి. విటమిన్లు మరియు ఖనిజాలు విటమిన్ ః12, విటమిన్ ఈ, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్, రొయ్యల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి నాడీ వ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి, డీఎన్ఏ ఉత్పత్తికి తోడ్పడతాయి. శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడే యాంటీఆక్సిడెంట్ విటమిన్ ఇ కూడా వీటిలో ఉంటుంది. అలాగే జింక్, సెలీనియం వంటి ఖనిజాలు రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. తక్కువ కేలరీలు బరువు తగ్గాలనుకునే వారికి లేదా తక్కువ కేలరీల ఆహారం తీసుకునే వారికి రొయ్యలు మంచి ఆహారంగా చెప్పొచ్చు. ఇవి అధిక కేలరీలను జోడించకుండానే శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. పోషకాల లోపం లేకుండా బరువును అదుపులో ఉంచుకోవడానికి రొయ్యలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు గుండె ఆరోగ్యానికి మేలు చేసే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు రొయ్యల్లో ఉంటాయి. ఈ ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరంలో మంటను తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆహారంలో రొయ్యలను చేర్చుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.రొయ్యలను అనేక రకాల వంటకాల్లో ఉపయోగించవచ్చు. కూరల నుండి సలాడ్‌ల వరకు వీటిని ఎన్నో రకాలుగా చేయవచ్చు. సులభంగా చేసుకోగలిగిన ఆహారాలలో రొయ్యలు ఒకటి అవి త్వరగా ఉడికిపోతాయి కాబట్టి, బిజీగా ఉండే వ్యక్తులకు పోషకమైన ఆహారాన్ని తక్కువ సమయంలో తయారు చేసుకోవడానికి వీలవుతుంది. భారతీయ వంటకాలలో రొయ్య లను చేర్చడం, వాటి పోషకాలతో మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కనుక ఆహారంలో అప్పుడప్పుడు తప్పనిసరిగా రొయ్యలను చేర్చుకోవాలి.

# ప్రొటీన్ లోపం సంకేతాలు, నిర్లక్ష్యం చేస్తే డేంజర్ – వీటిని తీసుకోండి..!!




ప్రొటీన్ అనేది శరీరానికి ఎంతో అవసరం. హార్మోన్లు, ఎంజైమ్‌లు, రోగనిరోధక కణాలు, రవాణా ప్రొటీన్ల ఉత్పత్తిలో ప్రొటీన్ కీలకపాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో మనం తగినంత ప్రొటీన్ తీసుకోనప్పుడు మన శరీరం వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంది. ప్రొటీన్ లోపం సంకేతాలను శరీరం ఎప్పటికి అప్పుడు ఇస్తుంది. అప్రమత్తం కాకుంటే ఆరోగ్య పరంగా అనేక ఇబ్బందులు ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రొటీన్ లోపం బారిన పడకుండా పలు సూచనలు అందిస్తున్నారు. ప్రొటీన్ లోపం ఉన్నప్పుడు ముందుగా కండరాల బలహీనత మొదలవుతుంది. కండరాల బలం తగ్గి.. బలహీనత, అలసట, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది లాంటి సమస్యలు కలుగుతాయి. వ్యాయామం చేసినా కండరాలు పెరగకపోవడాన్ని, క్షీణించడాన్ని గమనించవచ్చు. అదే విధంగా రోగనిరోధక వ్యవస్థలోని కణాలు, ముఖ్యంగా యాంటీబాడీస్ ప్రొటీన్‌తో తయారు కావటంతో.. ప్రొటీన్ లోపం రోగనిరోధక శక్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దానివల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ తదితర వ్యాధులకు గురవుతుంది. జుట్టు ప్రధానంగా ప్రొటీన్ (కెరాటిన్) తో తయారవుతుంది. ప్రొటీన్ లోపంవల్ల జుట్టు సన్నబడటం, పొడిబారడం, బలహీనపడటం, విపరీతంగా రాలిపోవడం లాంటి సమస్యలు వస్తాయి. ప్రొటీన్ లోపం చర్మ సమస్యలకు కూడా దారితీస్తుంది. చర్మం పొడిగా, పొలుసులుగా మారుతుంది. అదేవిధంగా చర్మంపై పగుళ్లు కూడా వచ్చే ప్రమాదం ఉంది. వీటితో పాటుగా చేతుల, కాళ్ల గోర్ల ఆరోగ్యానికి కూడా ప్రొటీన్ దోహదపడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల గోర్లు పెలుసుగా మారడం, సులభంగా విరిగిపోవడం, గోర్లపై గీతలు ఏర్పడటం లాంటి సమస్యలు వస్తాయి. ఎడీమా శరీరంలో ద్రవ సమతుల్యత లోపంవల్ల వస్తుంది. ప్రొటీన్‌లు రక్తంలో ప్లాస్మా ఆంకోటిక్ పీడనాన్ని నిర్వహించడంలో సాయపడతాయి. ఈ పీడనం రక్తనాళాల నుంచి కణ జాలంలోకి ద్రవం లీక్ అవ్వకుండా నిరోధిస్తుంది. ప్రొటీన్ లోపంవల్ల ఈ పీడనం తగ్గుతుంది. ప్రొటీన్ ఎముకల ఆరోగ్యంలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల రక్తహీనత ఏర్పడి తీవ్రమైన అలసట, బలహీనత, తల తిరగడం లాంటి సమస్యలు సంభవిస్తాయి. ఒక సాధారణ ఆరోగ్యవంతుడైన వ్యక్తికి ప్రతి కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ అవసరం. మాంసం, చేపలు, గుడ్లు, పాలు, పెరుగు, చీజ్, పప్పులు, బీన్స్, చిక్కుళ్ళు, కాయధాన్యాలు, గింజలు లాంటి వాటిలో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

# గోళ్ల రంగు మారిందా? ఈ 7 జబ్బులకు సిగ్నల్ కావొచ్చు!



మనం తరచుగా మన గోళ్లను ఒక సాధారణ శరీర భాగంగా భావిస్తాము. కానీ వాస్తవానికి గోళ్లు అంతర్గత ఆరోగ్యానికి శక్తివంతమైన సూచికలుగా పనిచేస్తాయి. గోళ్ల పరిస్థితి, రంగు, ఆకృతిలో మార్పులు శరీరంలో పోషకాహార లోపం లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. గోళ్లలో కనిపించే మార్పులు పోషకాహార లోపాన్ని సూచిస్తాయని న్యూట్రీషియన్లు చెబుతున్నారు. వివిధ అనారోగ్య సమస్యలను, విటమిన్లు, ఖనిజాల లోపాలను గోళ్ల ద్వారా ఎలా గుర్తించాలో ఈ కథనంలో తెలుసుకుందాం..గోర్లు మన చేతుల అందాన్ని పెంచడమే కాకుండా మన ఆరోగ్య స్థితిని కూడా తెలియజేస్తాయి. అవును, గోళ్లలో మార్పుల సహాయంతో మీ శరీరంలో ఏ పోషకాలు లోపిస్తున్నాయో తెలుసుకోవచ్చు. వీటిని కనుగొనడం ద్వారా మీరు ఆయా లోపాలను సకాలంలో సవరించుకోవచ్చు. ముఖ్యంగా గోళ్లపై ఈ కింది సంకేతాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించం

పసుపు రంగు గోర్లు : గోళ్లు పసుపు రంగులోకి మారితే విటమిన్, ఖనిజాల లోపానికి సూచిక కావచ్చు. ముఖ్యంగా విటమిన్–ఇ, బయోటిన్, ఐరన్ లోపం వల్ల గోళ్లు పసుపు రంగులోకి మారతాయి. కాలేయం లేదా థైరాయిడ్ సంబంధిత సమస్యలకు కూడా సంకేతం కావచ్చు . మీ గోళ్లు పసుపు రంగులో కనిపిస్తుంటే ఆహారంలో ఆకుకూరలు, గింజలు, గుడ్లను చేర్చుకోండి.

గోర్లు విరగడం లేదా బలహీనపడటం:గోళ్లు విరగడం లేదా బలహీనపడటం తరచుగా ప్రోటీన్, కాల్షియం, జింక్ లోపానికి సంకేతం. గోళ్ల బలానికి ప్రోటీన్ చాలా అవసరం. అయితే, కాల్షియం, జింక్ గోళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. మీ గోళ్లు సులభంగా విరిగిపోతుంటే ఆహారంలో పాలు, పెరుగు, చేపలు, బాదం వంటి పోషకాలను చేర్చుకోండి.

గోళ్ళపై తెల్లని మచ్చలు: గోళ్లపై తెల్లటి మచ్చలు జింక్, కాల్షియం లోపానికి సంకేతం కావచ్చు . ఈ మచ్చలు తరచుగా గోళ్ల నిర్మాణంలో మార్పులకు కారణమవుతాయి. జింక్ లోపాన్ని అధిగమించడానికి ఆహారంలో గుమ్మడికాయ గింజలు, పప్పులు, మాంసాన్ని చేర్చుకోవాలి.


గోర్లు నెమ్మదిగా పెరగడం:విటమిన్–బి కాంప్లెక్స్, ఇనుము కొరవడితే గోర్లు నెమ్మదిగా పెరుగుతాయి. ఎందుకంటే, గోర్లు పెరగడానికి విటమిన్–బి చాలా అవసరం. ఇక ఐరన్ శరీరంలో ఆక్సిజన్ ప్రవాహాన్ని నిర్వహిస్తుంది. మీ గోర్లు నెమ్మదిగా పెరుగుతుంటే ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, గుడ్లు, తృణధాన్యాలు చేర్చుకోవాలి.

చెంచా ఆకారపు గోర్లు: 'కోయిలోనిచియా" అని పిలువబడే చెంచా ఆకారపు గోర్లు ఇనుము లోపానికి తీవ్రమైన సంకేతం కావచ్చు. ఈ స్థితిలో గోర్లు లోపలికి ముడుచుకుని చెంచాలా కనిపిస్తాయి. రక్తహీనతతో బాధపడుతున్న వ్యక్తులలో ఈ సమస్య తరచుగా కనిపిస్తుంది. ఇనుము లోపాన్ని అధిగమించడానికి పాలకూర, బీట్‌రూట్, మాంసాన్ని తినండి.

గోళ్ళపై గుంతలు లేదా కరుకుదనం: జింక్, విటమిన్ సి తక్కువైతే గోళ్ళపై గుంతలు రావడం లేదా గరుకుగా మారవచ్చు. ఈ సమస్య తరచుగా సోరియాసిస్ లేదా తామర వంటి చర్మ వ్యాధుల లక్షణాలతో ముడిపడి ఉంటుంది. విటమిన్ సి, జింక్ లోపాన్ని అధిగమించడానికి నారింజ, నిమ్మకాయలు, విత్తనాలను ఎక్కువగా తినాలి.

గోర్లు నీలం రంగులోకి మారడం: శరీరంలో ఆక్సిజన్ లోపిస్తే గోర్లు నీలం రంగులోకి మారతాయి. అంతేగాక ఐరన్ తక్కువైనా ఇలా జరుగుతుంది. రక్తహీనత లేదా ఊపిరితిత్తుల వ్యాధులకు కూడా సంకేతం కావచ్చు. అటువంటి పరిస్థితిలో వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

# అవిసె గింజలతో ఎన్నోప్రయోజనాలు– వీరు దూరంగా ఉండాల్సిందే.!!



ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు అవసరం. పోషకాలు అందించటంలో అవిసె గింజలు ఎంత గానో ఉపకరిస్తాయి. అవిసె గింజలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. కాగా, వీటిని తీసుకోవటంలో మాత్రం పరిమితి అవసరం. కొన్ని ఆరోగ్య సమస్యలతో ఉన్నవారు వీటికి దూరంగా ఉంటేనే మంచిది. అయితే, అవిస గింజెలు ఎంత పరిమాణంలో తీసుకోవాలి..ఏ సమయంలో తీసుకోవాలనేది నిపుణులు సూచనలు చేస్తున్నారు. అవిస గింజలు అనేక రకాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే ఈ గింజలను రోజుకు 2 టేబుల్ స్పూన్ల మోతాదులో లేదా 20 గ్రాముల వరకు తినవచ్చు. ఈ విత్తనాలను ఉదయం బ్రేక్ ఫాస్ట్ సమయంలో లేదా సాయంత్రం స్నాక్స్ రూపంలోనూ తినవచ్చు. ఇలా ఈ గింజలను తింటే అనేక లాభాలను పొందవచ్చు. అవిసె గింజలలో ఒమెగా3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఆల్ఫా లినోలినిక్ యాసిడ్ కూడా అధికంగానే ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. రక్త నాళాల వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది చాలా నెమ్మదిగా జీర్ణం అవుతుంది. అందువల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ గింజల్లో ఉండే ఫైబర్ కారణంగా మలబద్ధకం తగ్గుతుంది. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉన్న కారణంగా వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అధిక బరువు తగ్గాలనుకుంటున్న వారు రోజూ అవిసె గింజలను తింటుంటే ఎంతగానో ఫలితం లభిస్తుంది. అవిసె గింజల్లో లిగ్నన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. అవిసె గింజలను అధికంగా తింటే మలబద్ధకం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. కనీసం 6 నుంచి 8 గంటల పాటు నానబెట్టాల్సి ఉంటుంది. రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు అవిసె గింజలను తినేముందు డాక్టర్‌ను సంప్రదించిన తరువాతనే వినియోగించాలి.


# ఒక రోజులో ఎన్ని అరటిపండ్లు తినాలి?



రోజుకు ఎన్ని అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? నిజానికి, అరటిపండు ఆరోగ్యానికి చాలా మంచిదని, దానిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని అంటారు. అయితే, ఒక రోజులో ఎన్ని అరటిపండ్లు తినాలి? ఎక్కువ అరటిపండ్లు తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయా? ఈ విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఒక వ్యక్తి ఒక రోజులో ఎన్ని అరటిపండ్లు తినాలో నిర్ణయించలేము. ఇది పూర్తిగా మీ క్యాలరీ, పోషక అవసరాలపై ఆధారపడి ఉంటుంది. హెల్త్‌లైన్ ప్రకారం, సాధారణంగా రోజుకు ఒకటి నుండి రెండు అరటిపండ్లు తినడం ఆరోగ్యకరమైన వ్యక్తులకు సురక్షితం. సమతుల్య పరిమాణంలో అరటిపండు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది.రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది:అరటిపండ్లలో లభించే ఫైబర్, పెక్టిన్ రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా ప్రోటీన్ లేదా కొవ్వు అధికంగా ఉండే ఆహారాలతో అరటిపండ్లను తింటే, డయాబెటిస్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది.మలబద్ధకం నుండి ఉపశమనం:అరటిపండు సహజ ఫైబర్‌కు మంచి మూలం, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అరటిపండులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాల పనితీరుకు మద్దతు ఇస్తుంది. ఇందులో గుండెను ఆరోగ్యంగా ఉంచే యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి.బరువు తగ్గడంలో సహాయపడుతుంది:తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కారణంగా అరటిపండు చాలా సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది తరచుగా ఆకలిని నివారిస్తుంది. బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. వ్యాయామానికి ముందు అరటిపండు తినడం ఉత్తమ ఎంపికగా పరిగణిస్తారు. ఎందుకంటే అందులో ఉండే కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెర మీకు తక్షణ శక్తిని ఇస్తాయి.

# వెల్లుల్లి తొక్కలు పనికిరానివి కాదు.. ఈ వ్యాధులకు దివ్యౌషధం..!

వెల్లుల్లిని పురాతన కాలం నుండి ఆహార రుచిని పెంచడానికి, ఆయుర్వేద ఔషధంగా ఉపయోగిస్తున్నారు. వెజ్, నాన్ వెజ్ అని తేడా లేకుండా ప్రతి వంటకంలో తప్పనిసరిగా వాడుతుంటారు. కానీ మీరు వెల్లుల్లి తొక్కలను పనికిరానివిగా భావించి పారేస్తుంటే అది చాలా పొరపాటు. ఆయుర్వేదం ప్రకారం, వెల్లుల్లి రెబ్బల్లాగే వెల్లుల్లి తొక్కల్లో కూడా రోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని చాలా మందికి తెలియదు. అవి తెలిస్తే ఇంకెప్పుడూ పారవేయరని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. కాబట్టి, వెల్లుల్లి తొక్క ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి? దానిని ఎలా ఉపయోగించాలి? ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం...ఆస్తమా రోగులు వెల్లుల్లి తొక్కలను తీసుకుంటే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తగ్గి ఉపశమనం లభిస్తుంది . దీని కోసం వారు వెల్లుల్లి తొక్కలను మెత్తగా రుబ్బి ఉదయం, సాయంత్రం తేనెతో కలిపి తినాలి.చర్మ సమస్యలుదురద, తామర వంటి చర్మ సమస్యలు ఉన్నవారికి వెల్లుల్లి తొక్క చాలా ప్రయోజనకరంగా ఉంటుంది . ఇందుకోసం ముందుగా వెల్లుల్లి తొక్కలను కొన్ని గంటలు నీటిలో నానబెట్టాలి. ఆ తర్వాత దీన్ని ప్రభావిత శరీర భాగాలపై పూసి కాసేపయ్యాక నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇందులో ఉన్న యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మంపై దురద, చికాకు నుంచి ఉపశమనం కలిగిస్తాయి.గాయాలకు దివ్య ఔషధంవెల్లుల్లి తొక్కలు గాయాలను నయం చేయడంలో చాలా సహాయపడతాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. దీని కోసం వెల్లుల్లి తొక్కలను కాల్చి వాటి బూడిదను తేనెతో కలిపి గాయంపై పూస్తే చాలు. గాయం త్వరగా నయమవుతుందని అంటారు.జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుతుందివెల్లుల్లి తొక్కలలో ఉండే పోషకాలు జుట్టు ఆరోగ్యానికి చాలా మంచివని చెబుతారు. ముందుగా వెల్లుల్లి తొక్కలను పొడిగా చేసి నూనెతో కలిపి జుట్టుకు రాయండి. కొద్దిసేపు అలాగే ఉంచి జుట్టును శుభ్రపరచుకోవాలి. వారానికి ఒకసారి ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గడమే కాకుండా పెరుగుదలకు కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తొక్కలలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి.జీర్ణ సమస్యలకు ఔషధంవెల్లుల్లి తొక్కలు యాంటీ మైక్రోబియల్ లక్షణాలను కలిగి ఉంటాయి.




# ఉస్తాద్‌లో పవన్ షెడ్యూల్ పూర్తి

## దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి



పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు.

తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు– తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు– హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ – హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు–కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది రానుంది.

# విశ్వంభరలో ఆషిక రంగనా పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు–, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న యూవీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబోతున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. భారీ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్స్, మైథలాజికల్ టచ్‌తో కూడిన ఈ సినిమాను వినాయక చవితి లేదా దసరా సీజన్లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అంతే కాదు ఎం.ఎం.కీరవాణి అందిస్తున్న సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే బాహుబలి, ఆర్ఆర్ఆర్, రీసెంట్ గా 'హరి హర వీరమల్లు' వంటి సినిమాల్లో తన వర్క్‌కి ఇంటర్నేషనల్ గుర్తింపు తెచ్చుకున్న కీరవాణి.. ఇప్పుడు 'విశ్వంభర'కి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.






# సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

## హీరోయిన్ మృణాల్ ఠాకూర్

ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ– మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటీవల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు వస్తే.. అసలు సినిమా ఆత్మను చూడకముందే దాన్ని ఖండించేసినట్లే అవుతుందని ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు కూడా చెబుతున్నారు. అయిన కూడా వారి ఆగడాలు ఆగడం లేదు. ఇక ప్రజంట్ మృణాల్ వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్నారు.



# పృథ్వీరాజ్‌ను వదిలి షారూఖ్‌కు అవార్డా


## జాతీయ చలనచిత్ర అవార్డులపై విమర్శలు

జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో ఉత్తమ నటుడి ఎంపికపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. 2023లో విడుదలైన సినిమాలకు గాను ఉత్తమ నటుడుగా బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, ఉత్తమ సపోర్టింగ్ నటుడిగా విజయ రాఘవన్, బెస్ట్ సినిమాగా భగవంత్ కేసరి సినిమాలు అవార్డ్స్ అందుకున్నాయి. అలాగే వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించింది నేషనల్ అవార్డ్స్ జ్యూరీ. అయితే ఈ అవార్డ్స్ నేషనల్ జ్యూరీకి తలనొప్పులు తెచ్చింది. 2023 బెస్ట్ యాక్టర్ గా జావాన్ సినిమాకు గాను షారుక్‌కు ఈ అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అదే ఏడాదిలో మళయాళంలో పృధ్వి రాజ్ సుకుమారన్ హీరోగా ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. ఈ సినిమాలో పృధ్వి రాజ్ నటనకు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. వాస్తవంగా చూస్తే ఆడుజీవితంలో పృధ్వి రాజ్ సుకుమారన్ నటన అద్భుతంగా ఉంటుంది. బ్రతుకు తెరువుకు దుబాయ్ వెళ్లిన ఓ సామాన్యుడు అక్కడ ఎడారిలో అనుభవించిన నరకం అనుభవించే క్యారక్టర్ లో పృధ్వి రాజ్ అద్భుతంగా నటించాడు. ఇక జవాన్ సినిమాలో షారుక్ నటన గొప్పగా ఏమి ఉండదు. ఓ రొటీన్ రెగ్యులర్ కమర్షియాల్ సినిమాలో ఎలా ఉంటుందో అలా ఉంటుంది. ఈ విషయమై నేషనల్ జ్యూరీని ప్రశించగా జ్యూరీ సభ్యుడు ప్రదీప్ నాయర్ స్పందించారు. ఆడు జీవితంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటన ఆర్టిఫిషయల్ గా ఉంటుంది. సహజత్వ లేదని జ్యూరీ ఛైర్‌పర్సన్ అశుతోష్ గోవారికర్ తో పాటు సహ జ్యూరీ సభ్యులు పలువురు భావించడంతో పృథ్వీరాజ్ కు అవార్డు దక్కలేదని తెలిపారు.

# మృణాల్ ప్రేమలో ధనుష్

## చక్కర్లు కొడుతున్న రూమర్స్

కోలీవుడ్ స్టార్ ధనుష్ ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ మీడియా దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇటీవలే ఆయన 'కుబేర' మూవీతో విజయం అందుకున్నాడు. ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో రూపొందుతోన్న ఇడ్లీ కడై మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. హీరోగా మాత్రమే కాకుండా, దర్శకుడు, నిర్మాత, సింగర్‌గాను పేరు తెచ్చుకున్న ధనుష్ గురించి ఎప్పుడూ ఏదో ఒక రూమర్ నెట్టింట హల్‌చల్ చేస్తూనే ఉంటుంది. కొద్ది రోజుల క్రితం ధనుష్ సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో 18 ఏళ్ల పెళ్లి జీవితానికి ముగింపు పలికిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ధనుష్ పేరుతో పలు కథనాలు వెలువడుతున్నాయి. ఒకప్పుడు మీనాతో పెళ్లి వార్తలూ అని చక్కర్లు కొట్టాయి. అయితే మీనా వాటిని ఖండిస్తూ, అలాంటి సంబంధమే లేదు, మా పాపను బాధించకండి అంటూ స్పందించారు. ఇప్పుడు బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ ప్రేమలో ఉన్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ ఆమెతో సన్నిహితంగా కనిపించడంపై, వీరిద్దరి మధ్య స్పెషల్ బాండ్ ఉందని టాక్ స్పీడ్‌గా స్ప్రెడ్ అయింది. చేతులు పట్టుకుని మాట్లాడుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో లవ్ గాసిప్‌కు బలం చేకూరింది. ఇక మృణాల్ బర్త్ డే రోజే ధనుష్ ముంబైకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లడం, మృణాల్, అజయ్ దేవగన్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు హాజరవ్వడం ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. ధనుష్, మృణాల్ గతంలోను జంటగా కనిపించారు. జూలై 3న, రచయిత్రి–నిర్మాత కనికా ధిల్లన్ ధనుష్ తదుపరి చిత్రం 'తేరే ఇష్క్ మే' కోసం ఏర్పాటు– చేసిన పార్టీలో మృణాల్ సందడి చేసింది. కనికా షేర్ చేసిన ఫొటోల్లో మృణాల్, ధనుష్ సినిమా యూనిట్ తో కలిసి చిరునవ్వులు చిందిస్తూ ఫోటోలకు ఫోజులివ్వడంతో అప్పటి నుండే వీరిద్దరు డేటింగ్ చేస్తున్నారన్న రూమర్స్ గట్టిగా వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు ధనుష్ కానీ, మృణాల్ కానీ ఈ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం వీరిద్దరిపై రకరకాల కామెంట్లు– కొనసాగుతున్నాయి.



# శ్రీ మఠం లో కర్నాటక మాజీ డిప్యూటీ సీఎం ఈశ్వరప్ప



మంత్రాలయం(విజయసారథి):ఘన స్వాగతం పలికిన శ్రీ మఠం సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్.ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం బుధవారం కర్ణాటక రాష్ట్రం బిజెపి పార్టీకు చెందిన మాజీ డిప్యూటీ సీఎం ఈశ్వరప్ప కుటుంబ సమేతంగా విచ్చేశారు.వీరు శ్రీ మఠం కారిడార్ కు చేరుకోగానే ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సహాయ పీఆర్వో హోన్నాళ్ళి వ్యాసరాజ్ ఆచార్ శ్రీ మఠం సాంప్రదాయ బద్ధంగా ఘన స్వాగతం పలికారు.వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకొని మహా మంగళారతి వంటి విశేష పూజలు చేపట్టారు.అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామిజీ శ్రీ రాఘవేంద్ర స్వామి మెమేంటో,విఐపి శేషవస్రం, పుష్ప,ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కనకవీడు గిరి, శ్రీ మఠం ద్వారపాలకులు, అనంత స్వామి, ప్రకాష్ స్వామి,పవన్ స్వామి, కురిడి జయతీర్థ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం ఎంఈఓను సస్పెండ్ చేయాలి



.మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం ఎంఈఓ-1 మొహినుద్దీన్‌ను సస్పెండ్ చేయాలని పీఎస్ఏ, ఎస్ఎస్ఏ విద్యార్థి సంఘాల నాయకులు మహేంద్ర, శివప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. వారు కర్నూలు డీఈఓకు వినతిపత్రం ఇచ్చారు. విద్యను వ్యాపారం చేస్తూ నాణ్యతలేని విద్యను అందిస్తున్న మంత్రాలయంలోని ప్రైవేటు పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారన్నారు. ముడుపులకు అమ్ముడుపోయిన ఎంఈఓను సస్పెండ్ చేయాలన్నారు.

# వీధిదీపాల నిర్వహణలో నిర్లక్ష్యం



మంత్రాలయం(విజయసారథి): మంత్రాలయం మండలంలోని రామచంద్రనగర్ కాలనీలో వీధిదీపాలు రాత్రి, పగలు తేడా లేకుండా వెలుగుతుండటంతో పంచాయతీకి విద్యుత్ బిల్లు భారం అవుతుందని గ్రామస్థులు, ఏఐవైఎఫ్ నాయకులు అన్నారు. వెంటనే అధికారులు స్పందించి దీపాలు రాత్రివేళ మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మంత్రాలయంలో ద్వాదశి వేడుకలు

మంత్రాలయం(విజయసారథి):శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ద్వాదశి వేడుకలను పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామిజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మూల బృందావనానికి అర్చకులు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలు, బంగారు కవచాలు, పట్టు వస్త్రాలతో అలంకరించారు. అనంతరం ఊంజల్ మంటపంలో వెండి మృతిక బృందావనాన్ని బంగారు పల్లకీలో ఉంచి పూజలు చేశారు. ప్రాకారం చుట్టూ ఊరేగించారు. పీఠాధిపతి భక్తులను మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.



# హజ్ – 2025 కు విజయవాడను ఎన్నుకున్న యాత్రికులకు రూ.72 లక్షలు మంజూరు

**ఇచ్చిన హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

**2026 హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి**

**విజయవాడ నుండి వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం**

**రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్**




కర్నూలు(విజయసారథి):హజ్ - 2025 కు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంను మొదటి ప్రాధాన్యనిచ్చి సాంకేతిక కారణాల వలన హైదరాబాద్ ఎంబర్గేషన్ పాయింట్ నుండి హజ్ యాత్ర సఫలం చేసుకొని వచ్చిన యాత్రికులకు ప్రతి ఒక్క హజ్ యాత్రికుని వ్యక్తిగత అకౌంట్ నందు నేడు6/8/2025 1,00,000/ రూ.లక్ష ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హచ్ కమిటీ తరఫున జమ చేయడం జరిగింది.ఆర్థిక సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గతేడాది ప్రకటించిన నేపథ్యంలో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ఎన్నుకున్న 72 మంది యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున ఇచ్చిన హామీ మేరకు రూ.72 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం మంజూరు చేసింది.ఇందుకు గాను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాషా కి రాష్ట్ర ముస్లిం మైనారిటీ సమాజం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.2026 హజ్ కి వెళ్లే వారికి కూడా విజయవాడ నుండి హజ్ కి వెళ్తే రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తామని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. హజ్ కు వెళ్లే వారు ఈనెల 7వ తేదీలోగా తమ దరఖాస్తులను ఆన్లైన్లో పూరించుకోవాలని, విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఎంచుకోవాలని సూచించారు.

# ఆగస్టు 12 వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించండి

**1 నుంచి 19 ఏళ్ల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించండి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష**

కర్నూలు(విజయసారథి):ఆగస్టు 12 వ తేదీన జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నిర్మూలనపై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని స్కూల్ పిల్లలు మరియు కాలేజీ విద్యార్థులకు నులి పురుగుల నివారణ ఆవశ్యకత గురించి పూర్తి అవగాహన కల్పించి 1-19 సంవత్సరాల వారికి ఆల్బెండజోల్ మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న విద్యార్థులకు ఈ మాత్రలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో శాంతికళ మాట్లాడుతూ... ఆల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల మాత్రను భోజనం తర్వాత తీసుకునే విధంగా సూచించాలని కోరారు. చిన్న పిల్లలకు 1-2 సంవత్సరాల వయసు వారికి సగం టాబ్లెట్ అనగా 200 మిల్లీగ్రామ్స్ మాత్రను పొడిచేసి నీటి తో త్రాగించాలని కోరారు. చిన్నపిల్లలు 3-9 సంవత్సరాల వారు నమిలి చప్పరించి తీసుకునే విధంగా తెలపాలని కోరారు. టాబ్లెట్ ఇస్తున్నప్పుడు ఎక్స్పైరీ డేట్ చెక్ చేసుకోవాలని అధికారులకు తెలియజేశారు. ఏవైనా సమస్యలు వస్తే పిల్లల ను వెంటనే ఆస్పత్రులకు తరలించాలని కోరారు. ఆల్బెండజోల్ మాత్ర తో రక్తహీనత, పోషకాల లోపం అరికట్టబడుతుందని, చదువుపై ఏకాగ్రత, పనిచేయగల సామర్థ్యం పెరుగుతుందన్న విషయం పిల్లలకు, తల్లిదండ్రులకు తెలియపరచాలని కోరారు. ఆగస్టు 12వ తారీకున మాత్ర తీసుకోలేకపోయిన వారు ఆగస్టు 20 మాప్ అప్ రోజున తప్పక తీసుకొన వలసిందిగా కోరారు. బడికి, కాలేజీకి వెళ్ళని పిల్లలు అంగన్వాడి కేంద్రాల నుండి మాత్రలను తీసుకొని అక్కడే ఉండి వినియోగించుకోవాలని కోరారు. ఎవరికి ఇంటికి తీసుకుని వెళ్లడానికి మాత్రలను ఇవ్వరాదని కోరారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమీక్షా సమావేశం

**వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎం సి పి (ఎంపీసీ) ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

**బ్యాంకర్లు విద్యా రుణాలను సకాలంలో మంజూరు చేయాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**




తిరుపతి(విజయసారథి):వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎం సి పి (ఎంపీసీ) ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు (డిసిసి)జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ సామంచి శర్మ , ఎల్డీఎం గుంటూరు రవి కుమార్ లతో కలిసి డి సి సి / డి ఎల్ ఆర్ సి సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ...వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎం సి పి (ఎంపీసీ) ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. విద్యా హబ్ అయినా తిరుపతి జిల్లాలో పలు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, విద్యకు సంబంధించిన రుణాల విషయంలో ప్రత్యేక ప్రాధాన్యతవిస్తూ రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. పి ఎం ఈ జి పి పథకం రుణాలు మంజూరైన యూనిట్లు అన్ని గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాండప్ ఇండియా రుణాలను బ్రాంచ్ ల వారీగా లక్ష్యాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఆయాపథకాల లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు రుణాల మంజూరు విషయంలో వెనకబడి ఉన్నాయని ఎలాంటి జాప్యం చేయకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకర్లందరూ రుణాల మంజూరు లో నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చు కోవాలని సూచించారు. జిల్లాలో వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందు వలన క్రాప్ లోన్ సంబంధించిన రుణాల విషయంలో బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కౌలు రైతు కార్డుదారులకు క్రాప్ లోన్ కి సంబంధించిన రుణాలను బ్యాంకర్లు సకాలంలో మంజూరు చేయాలనీ తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి రుణాలను సకాలంలో మంజూరు చేయాలని తెలిపారు. రైతులకు క్రాఫ్ లోను మంజూరు చేసేటప్పుడు పంటలకు ఇన్సూరెన్స్ చేయించాల్సిన బాధ్యత బ్యాంకు వారిదేనని తెలిపారు. ఇన్సూరెన్స్ పై అవగాహన లేని వారికి అవగాహన కల్పించి వారి చేత ఇన్సూరెన్స్ కట్టించాలన్నారు. జిల్లాలో ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ లావాదేవీల పై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, వ్యవసాయ శాఖ పిడి ప్రసాదరావు, మార్కెటింగ్ అధికారి సురేంద్ర బాబు,బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ మున్సిపల్ కమిషనర్ సస్పెన్షన్...



బోధన్(విజయసారథి):బోధన్ మున్సిపల్ కమిషనర్ శ్రీ కృష్ణ జాదవ్ సస్పెండ్, వచ్చిన కొద్ది నెలలకే అకస్మాత్తుగా సస్పెండ్ కావడం జరిగింది. గతంలో అదిలాబాద్ జిల్లా మున్సిపల్ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహించిన కృష్ణ జదవ్ అనుచిత డోర్ నెంబర్ల మంజూరు, అసైన్మెంట్ లపై వివరణ కోరుతూ తెలంగాణ మున్సిపల్ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారి చేసింది. ఈ మేరకు కృష్ణ జాదవ్ సస్పెండ్.

# నేటి నుంచి ఆర్డిటి క్రికెట్ స్టేడియం వద్ద పండమేరు పాత బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం

**బ్రిడ్జ్ బేరింగులు దెబ్బ తినడం వల్ల 8 నెలలుగా ఆగిన రాకపోకలు**

**- 85 లక్షలతో మరమత్తు పనులు**

**ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో 3నెలల్లో పనులు పూర్తి**



అనంతపురం(విజయసారథి):అనంతపురం నగరం టీవీ టవర్ సమీపంలో, ఆర్డిటి క్రికెట్ స్టేడియం దగ్గర ఉన్న పండమేరు పాత బ్రిడ్జిపై నేటి నుంచి రాకపోకలు పునః ప్రారంభం కానున్నాయి. గత ఏడాది అక్టోబర్ మాసంలో భారీ వర్షాలు కురవడం వల్ల.. వంకలో భారీగా నీరు ప్రవహించింది. బ్రిడ్జిని తాకుతూ నీరు రావడంతో బేరింగులు దెబ్బతిన్నాయి. అప్పట్లో ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ బ్రిడ్జిని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. బ్రిడ్జ్ బేరింగ్ లు దెబ్బ తినడం వల్ల రాకపోకలు కొనసాగించడం ప్రమాదకరమని హెచ్చరించారు. దీంతో పక్కనే ఉన్న కొత్త బ్రిడ్జిపై వన్ వే లో రాకపోకులకు అంతరాయం లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. పాత వంతెన మరమ్మతుల కోసం కోటి రూపాయలు అంచనాతో ప్రతిపాదనలను కేంద్ర రవాణా మరియు రహదారుల శాఖ వారికి అధికారులు పంపారు. కేంద్ర ప్రభుత్వంతో ఎమ్మెల్యే సునీత మాట్లాడి ఈ ఏడాది మార్చి 27న ఆమోదించేలా చేశారు. టెండర్ల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఏప్రిల్ 29న ముంబైకి చెందిన టెక్ ఫాస్ట్ రీబిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి పనులు అప్పజెప్పారు. 85 లక్షల వ్యయంతో ఆరు నెలల కాలపరిమితిలోగా పాత వంతెన పనులను పునరుద్ధరించాలన్నారు. ఎన్.హెచ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో కేవలం మూడు నెలల కాల పరిమితిలోనే పూర్తి చేసేలా ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యవేక్షించారు. స్వయంగా బ్రిడ్జిని సందర్శించి అధికారులపై ఒత్తిడి చేశారు. దాదాపు 8 నెలలుగా వన్ వే మార్గంలో బ్రిడ్జి మీద రాకపోకలు సాగుతున్నాయి. దీనివల్ల పలుసార్లు ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడింది. ఎమ్మెల్యే పరిటాల సునీత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఇటీవల ఇదే మార్గంలో పైప్ లైన్ మరమ్మతులు కారణంగా రెండు రోజులు వాహనాల రాకపోకలు ఆగాయి. ఆ సమయంలో కూడా అధికారులతో మాట్లాడి బ్రిడ్జిని మరోసారి ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి రాకపోకలు ప్రారంభించే విధంగా చూడాలన్నారు. ఈ నేపథ్యంలో గురువారం నుంచి పాత బ్రిడ్జిపై రాకపోకలు పునః ప్రారంభం కానున్నాయి. ఇన్ని రోజులు ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలిగిందని.. అయితే బ్రిడ్జి భద్రత దృష్ట్యానే రాకపోకలు ఆపినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఇక నుంచి యధావిధిగా రాకపోకలు కొనసాగుతాయని ఆమె ప్రజలకు తెలిపారు.

# ప్రిసైడింగ్ అధికారులకు బ్యాలెట్ బాక్స్ లపై శిక్షణ

కడప(విజయసారథి):పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల నేపథ్యంలోప్రిసైడింగ్ అధికారులకు బ్యాలెట్ బాక్స్ వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని జెడ్పి సీఈవో,రిటర్నింగ్ అధికారి ఓబులమ్మ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రిసైడింగ్ అధికారులకు,ఏపీవో లకు బ్యాలెట్ బాక్స్ ల వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సి.ఓబుళమ్మ, పులివెందుల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటపతి, ఒంటిమిట్ట అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ రంగస్వామి, డివిషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ వి.విజయలక్ష్మి, వి.రామాంజనేయులు , రిసోర్స్ పర్సన్స్ ,తదితరులు పాల్గొన్నారు.




PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com